# తెలుగురాష్ట్రం

APTEL/2016/66202

తెలుగు దినపత్రిక

అమలాపురం | సంపుటి : 10 సంచిక : 83 | ఎడిటర్ : ఎ. రాజశేఖర్ | బుధవారం 14 మే 2025 | పేజీలు 8 వెల : 5/-

published : Amalapuram Vol:10 Issue : 83 14-05-2025 Editor : A.RAJASEKHAR Pages : 8 Rs: 5/-




మన సైన్యం పరాక్రమం భావితరాలకు

గొప్ప ప్రేరణ: మోదీ

2 లో..



## ఆపరేషన్ సిందూర్.. సైనికులతో ప్రధాని మోడీ..

అడంపూర్ వైమానిక స్థావరాన్ని సందర్శించిన ప్రధాని మోడి

వార్త 3లో..





## మన ఖజానా పెరగాలి..

**అధికారులకు చంద్రబాబు దిశానిర్దేశం - రాష్ట్ర ఆదాయానికి సీఎం చంద్రబాబు వ్యూహం**


**లోతైన అధ్యయనం చేయాలని అధికారులకు స్పష్టీకరణ**

**పన్ను ఎగవేతలకు టెక్నాలజీతో చెక్! - ఎర్రచందనం విక్రయంపై ప్రత్యేక కమిటీ**

అమరావతి మే 13 (తెలుగురాష్ట్రం ప్రతినిధి)

రాష్ట్ర ఆర్థిక వనరులను గణనీయంగా పెంచేందుకు పటిష్టమైన వ్యూహంతో ముందుకు సాగాలని ముఖ్యమంత్రి చంద్రబాబు అధికారులకు దిశానిర్దేశం చేశారు. నేడు సచివాలయంలో ఆదాయార్జన శాఖలతో నిర్వహించిన సమీక్షా సమావేశంలో, గత మూడు దశాబ్దాల ఆదాయ సరళిని లోతుగా అధ్యయనం చేసి, భవిష్యత్తుకు పటిష్ట ప్రణాళికలు సిద్ధం చేయాలని సూచించారు. ఈ ఆర్థిక సంవత్సరానికి రూ.1,34,208 కోట్ల ఆదాయాన్ని లక్ష్యంగా నిర్దేశించినట్లు సీఎం తెలిపారు. పన్ను ఎగవేతలను సమర్థవంతంగా అరికట్టేందుకు ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని, కృత్రిమ మేధను (ఏఐ) వినియోగించుకోవాలని చంద్రబాబు స్పష్టం చేశారు. అన్ని శాఖల సమాచారంతో 'డేటా లేక్' ఏర్పాటు చేయాలని, ఏఐ ఆధారిత పన్నుల వ్యవస్థను త్వరితగతిన అందుబాటులోకి తీసుకురావాలని ఆదేశించారు. దీని ద్వారా పన్ను చెల్లింపుదారులకు మెరుగైన సేవలు అందించడంతో పాటు, ఎగవేతలకు ఆస్కారం లేకుండా చూడాలన్నారు. బంగారం కొనుగోళ్లలో రాష్ట్రం ముందున్నప్పటికీ, పన్నుల రూపంలో ఆశించిన ఆదాయం రాకపోవడంపై దృష్టి సారించాలని సూచించారు. అంతర్జాతీయ మార్కెట్‌లో ఎర్రచందనం విక్రయాలకు, దాని విలువ నిర్ధారణకు ఒక ప్రత్యేక కమిటీని ఏర్పాటు చేయాలని సీఎం సూచించారు. వేల కోట్ల విలువైన ఎర్రచందనం రాష్ట్రానికి ఒక వరం లాంటిదని, దీనిని సద్వినియోగం చేసుకోవడం ద్వారా ఖజానాకు భారీ ఆదాయం సమకూర్చుకోవచ్చని అన్నారు. కమిటీ ద్వారా ఎర్రచందనం నిల్వలు, వాటి విలువపై స్పష్టమైన నివేదిక ఇవ్వాలని ఆదేశించారు. పొరుగు రాష్ట్రాల నుంచి అక్రమ మద్యం రవాణాను కఠినంగా నియంత్రించాలని, మద్యం సరఫరా నుంచి అమ్మకాల వరకు పూర్తి పారదర్శకత ఉండేలా రియల్ టైమ్ ట్రాకింగ్ వ్యవస్థను పటిష్టం చేయాలని ఆదేశించారు. రవాణా శాఖ ఆదాయం ఇతర దక్షిణాది రాష్ట్రాలతో పోలిస్తే తక్కువగా ఉండటంపై దృష్టి సారించి,

- తరువాయి 2లో..



## ఏపీ భవన్‌లో ఆక్రమణల తొలగింపు ప్రక్రియ నిలిపివేత

**ఏపీ భవన్ ప్రాంగణంలో 0.37 ఎకరాల్లో ఆక్రమణలను గుర్తించిన అధికారులు**

**అందులో రెండు ప్రార్థనా మందిరాలు ఉన్నట్లు వెల్లడి**

**వాటిని తొలగించాల్సి ఉందని సీఎం దృష్టికి తీసుకెళ్లిన అధికారులు**

**ప్రార్థనా మందిరాల తొలగింపుపై సంయమనం పాటించాలని చంద్రబాబు సూచన**

అమరావతి మే 13 (తెలుగురాష్ట్రం ప్రతినిధి)

దేశ రాజధాని ఢిల్లీలోని ఏపీ భవన్ ప్రాంగణంలో ఆక్రమణల తొలగింపు అంశంపై అధికారులతో ముఖ్యమంత్రి చంద్రబాబు మాట్లాడారు. 0.37 ఎకరాల్లో ఆక్రమణలను గుర్తించిన అధికారులు... అందులో రెండు ప్రార్థనా మందిరాలు ఉన్నాయని తెలిపారు. వాటిని తొలగించాల్సి ఉందని సీఎం దృష్టికి తీసుకెళ్లారు. అయితే, ప్రార్థనా మందిరాల తొలగింపుపై సంయమనం పాటించాలని అధికారులకు చంద్రబాబు సూచించారు. ఇది ప్రజల మనోభావాలు దెబ్బతినే అంశం కనుక ఆలోచించి నిర్ణయం తీసుకోవాల్సి ఉంటుందన్నారు. ఈ విషయంలో ఎలాంటి తొందరపాటు చర్యలు తీసుకోవద్దని అధికారులతో చెప్పారు. ముఖ్యమంత్రి సూచన మేరకు ఆక్రమణల తొలగింపు ప్రక్రియను అధికారులు నిలిపివేశారు.



## రాష్ట్రానికి వచ్చేందుకు 91 పెద్ద కంపెనీలు సిద్ధం..

### మంత్రి నారా లోకేశ్

పరిశ్రమలకు రెడ్ కార్పెట్... ప్రతి సంస్థకు ఒక నోడల్ అధికారి

నారా లోకేశ్ వినూత్న నిర్ణయం

వచ్చే ఐదేళ్లలో ఐటీ, ఎలక్ట్రానిక్స్ రంగాల్లో 5 లక్షల ఉద్యోగాలు

2 లో..

## మురళీ నాయక్ కుటుంబానికి జగన్ ఆర్థిక సాయం

(శ్రీ సత్యసాయి జిల్లా (గోరంట్ల మే 13 (తెలుగురాష్ట్రం ప్రతినిధి)

భారత్–పాకిస్తాన్ ఉద్రిక్తతల వేళ దేశ సరిహద్దుల్లో విధి నిర్వహణలో వీరమరణం పొందిన జవాను మురళీ నాయక్ కుటుంబాన్ని వైసీపీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి పరామర్శించారు. శ్రీసత్యసాయి జిల్లా గోరంట్ల మండలం కళ్లితండాలోని మురళీ నాయక్ ఇంటికి వెళ్లిన వైఎస్ జగన్ మురళీ నాయక్ తల్లిదండ్రులను ఓదార్చారు. మురళీ నాయక్(%వీబత్యీఖశ్రీఱ ఛీఖఝుని%) చిత్రపటానికి నివాళులు అర్పించారు. దేశం కోసం మురళీ నాయక్ త్యాగం చేశారన్న వైఎస్ జగన్ ఎంతోమందికి మురళీ నాయక్ ఆదర్శంగా నిలిచారని కొనియాడారు. మురళీ నాయక్ తల్లిదండ్రులకు అండగా




- తరువాయి 2లో..

## వల్లభనేని వంశీకి బెయిల్ మంజూరు

అమరావతి మే 13 (తెలుగురాష్ట్రం ప్రతినిధి)



విజయవాడ – గన్నవరం వైఎస్సార్సీపీ మాజీ ఎమ్మెల్యే వల్లభనేని వంశీకి బెయిల్ మంజూరైంది.. సత్యవర్ధన్ కిడ్నాప్ కేసులో అరెస్టైన వల్లభనేని వంశీ బెయిల్ కోసం ఎస్సీ ఎస్టీ కోర్టులో బెయిల్ కోసం పిటిషన్ దాఖలు చేశారు.. విచారించిన కోర్టు షరతులతో కూడిన బెయిల్ మంజూరు చేసింది. 2024 ఫిబ్రవరి 20న గన్నవరం టీడీపీ కార్యాలయంపై అప్పుడు గన్నవరం ఎమ్మెల్యేగా ఉన్న వల్లభనేని వంశీ అనుచరులు, వైసీపీ నాయకులు దాడి చేసి నిప్పుబెట్టారు. గన్నవరం టీడీపీ కార్యాలయం ఆపరేటర్ ముదునూరి సత్యవర్ధన్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోలీసులు ఐపీసీ సెక్షన్ 143, 147, 148, 435, 506 రెడ్?విత్ 149, 3(1) (ఎస్సీ, ఎస్టీ చట్టం) కింద కేసు నమోదు చేశారు. కార్యాలయ ఫర్నిచర్?ను ధ్వంసం చేసి అక్కడే ఉన్న కొందరు టీడీపీ నేతలను గాయపరిచి వాహనాలను తగులబెట్టినట్టుగా వంశీ అనుచరులపై కేసు నమోదైంది



## జమ్ముకశ్మీర్‌లో ఎన్‌కౌంటర్..

### ముగ్గురు ఉగ్రవాదులు హతం..

శ్రీనగర్: పహల్‌గామ్‌లో జరిగిన ఉగ్రవాద దాడి తర్వాత భారత సైన్యం ఉగ్రవాదులను మట్టుపెట్టే పనిలో పడింది. ఈ క్రమంలోనే ఆపరేషన్ సింధూర్ నిర్వహించి.. పాకిస్థాన్, పిఒకెలలోని ఉగ్రవాద(%ఱవతీతీశీతీఱర౦%) స్థావరాలపై భారత్ దాడి చేసింది. మరోవైపు భద్రతా బలగాలు భారత్‌లో తలదాచుకున్న ఉగ్రవాదలను అంతం చేస్తున్నారు. తాజాగా జమ్ముకశ్మీర్‌లో భారీ ఎన్‌కౌంటర్ జరిగింది. షోపియాన్ ప్రాంతంలో జరిగిన ఈ ఎన్‌కౌంటర్‌లో(%జఱఅఓశీబత్వతీ%) లష్కరే తోయిబాకు చెందిన ముగ్గురు ఉగ్రవాదులను మట్టుబెట్టారు. ఈ ఘటనలో మరో ఇద్దరు ఉగ్రవాదులను అదుపులోకి తీసుకున్నారు. తొలుత కుల్గాం ప్రాంతంలో భద్రతా బలగాలు, ఉగ్రవాదుల మధ్య కాల్పులు ప్రారంభమయ్యాయి. అవి అలా పెరుగుతు పోషియాన్ వరకూ విస్తరించాయి. ఉగ్రవాదలను హతం చేసేందుకు ఆర్మీ, పారామిలిటరీ బలగాలు కొన్ని గంటలుగా కృషి చేస్తున్నాయి.

## ఈ నెలాఖరుకు పనులు పూర్తి చేయాలని అధికారులను ఆదేశించాం: నిమ్మల

అమరావతి మే 13 (తెలుగురాష్ట్రం ప్రతినిధి)

అమరావతి: వేల కోట్లు పెట్టి ప్రాజెక్టులు నిర్మిస్తే, వైసిపి ప్రభుత్వం మెయింటెన్స్ కూడా లేకుండా గాలికొదిలేసిందని ఏపి మంత్రి నిమ్మల రామానాయుడు ( %చీఱఎఎఱశ్రీఱ ూఎఱతీఱఅఱబ%) విమర్శించారు. ఇరిగేషన్ పనుల మరమ్మత్తుల కోసం సిఎం చంద్రబాబు నాయుడు రూ.344 కోట్లు నిధులు మంజూరు చేశారని అన్నారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ.. సాగునీటి సంఘాల ఆధ్వర్యంలో రూ.10 లక్షల లోపు ఉన్న పనులను చేపట్టాలని సూచించారు. పూడికతీత, గుర్రపుడెక్క తొలగింపు కోసం టెండర్లు ఆహ్వానించామని, షార్ట్ టెండర్లు పిలవాలని అన్నారు. ఈ నెలాఖరుకు పనులు పూర్తి చేయాలని అధికారులను ఆదేశించామని నిమ్మల రామానాయుడు పేర్కొన్నారు.



తెలుగురాష్ట్రం
దినపత్రిక

# సంపాదకీయం

## బహుజన సాధికారతకు మరో మెట్టు!

ఇది బీసీల కాలం. ఇది బీసీ శతాబ్దం. ఇది బీసీ చైతన్యం వెల్లివిరుస్తున్న కాలం. దేశానికి స్వాతంత్ర్యం వస్తే బహుజనులకు ఏమిస్తారో చెప్పండని 150 ఏళ్ళ క్రితమే మహాత్మా జ్యోతిబా పూలే వేసిన ప్రశ్నకు నేటికీ భారత పాలకులు సరైన సమాధానం ఇవ్వలేకపోతున్నారు. దేశమంతా బీసీ చైతన్యం రాజుకుంటోంది. బీసీలు నిప్పుల కుంపట్లయి భగ్గుమంటున్నారు. దేశమంతా బీసీ కులగణన చేయాలని బీసీ సంఘాలు, సామాజిక ఉద్యమకారులు కోరు తున్నారు. అనేక రాష్ట్రాలు తమ తమ అసెంబ్లీ లలో తీర్మానాలు చేసి కేంద్రానికి పంపించాయి. రామస్వామి పెరియార్ తమిళనాడులో జరిపిన అలుపెరుగని పోరాటాలకు గుర్తుగా బీసీలకు విద్య, ఉద్యోగ రిజర్వేషన్లలో 69 శాతం రిజర్వేషన్లు ఆ రాష్ట్రంల్లో అమలు లోకి వచ్చాయి. జనతా పార్టీ 'బీపీ మండల్' కమిషన్ వేస్తే జనతాదళ్ పాలనలో ప్రధాని వీపీ సింగ్ కేంద్ర ప్రభుత్వ ఉద్యోగాలలో బీసీ రిజర్వేషన్లు అమలు చేస్తూ తీర్మానించారు. మండల్ కమిషన్ అమలులో జరిగిన ఘర్షణల అనంతరం సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పు ఆధారంగానే పీవీ నరసింహా రావు ప్రభుత్వం మండల్ సిఫారసులను అమలు చేసింది.

తమ జనాభా నిష్పత్తి ప్రాతిపదికన రిజర్వేషన్లు పొంది చట్టసభల్లోకి అడుగు పెట్ గలిగినప్పుడే బీసీలకు సంపూర్ణ న్యాయం వచ్చినట్లు, స్వాతంత్ర్యం లభించినట్లు అవు తుంది. బీసీ సామాజిక వర్గాలు సుదీర్ఘకాలం చేసిన పోరాటాలకు ఫలితం దక్కినట్లవుతుంది. ఇది జరగడానికి బీసీ కుల గణన చేయటం తొలిమెట్టు అవుతుంది. ఆ పనికి ఇంతకాలానికి కేంద్ర ప్రభుత్వంముందుకు వచ్చినందుకు రాజకీయాలకు అతీతంగా అన్ని పార్టీలు, అన్ని బీసీ సామాజిక వర్గాలు ముక్తకంఠంతో అభినందిస్తున్నాయి. హర్షం వ్యక్తం చేస్తున్నాయి.దేశంలో రావాల్సిన విప్లవం ఏదైనా ఉంటే అది బీసీ విప్లవమే! పాలకులు చాలావరకు ఏదో ఒక రకంగా బీసీ చైతన్యాన్ని అణచి వేసినవాళ్ళే. బీసీలకు పాలించే లక్షణాలు లేవనీ, వారిని ఏవో కొన్నిసంక్షేమ పథకాలను అనుభవించడానికే పరిమితం చేశారు. ఈ పెత్తందార్లు ఇప్పటికీ బీసీలు ఐక్యం కారని గట్టిగా నమ్ముతున్నారు. బీసీ ఐక్యతపై వీలు చిక్కినప్పుడల్లా దాడి చేస్తూ విభజించడానికే ప్రయత్ని స్తున్నారు. అయితే ఇపుడిపుడే అన్ని పార్టీలూ గొంతులు సవరించుకుని బీసీలకు స్థానిక సంస్థల్లో రిజర్వేషన్లు ఇవ్వాలని అంటున్నాయి. దీనికి సమాంతరంగా బీసీల చైతన్యం పెరిగింది. బీసీ భావజాల ప్రచారాలు విస్తృతంగా జరుగుతున్నాయి. బాబా సాహెబ్ అంబేద్కర్ అన్నట్లుగా అన్నింటికీ రాజ్యాధికారమే అసలు 'కీ'. దాన్ని పొందాలంటే తొలుత బీసీ కులగణన జరగాలి. ఈ దిశలో కేంద్రం ఒక అడుగుముందుకు వేసింది. ఇందుకు సానుకూలంగా సర్వత్రా హర్షం వ్యక్తమవుతున్నా...బీసీ కులగణన జరిపి చట్టసభల్లో బీసీ రిజర్వేషన్లు పొందేంత వరకు పదును తగ్గని బీసీ ఉద్యమాలను కొనసాగించవలసే ఉంటుంది. అప్పటిదాకా దేశానికి బీసీ జ్వరం పట్టవలసిందే. బీసీల జనాభా ఎంతో లెక్కప్రకారం తేల్చేదాకా విశ్రమించకుండా ఉండాలి. బీసీలు చట్టసభల్లో, విద్య, ఉద్యోగాల్లో తమ వాటా తాము పొందేంతవరకు నిరంతర చైతన్యంతో ముందుకు సాగాలి. బీసీలు, ఇందులో బాగా వెనుకబడిన ఎంబీ సీలు, సంచార, విముక్త జాతులందరికీ జనాభా దామాషా పద్ధతిలో సమ వాటా పొందినప్పుడే బీసీలకు నిజమైన స్వాతంత్ర్యం సిద్ధిస్తుంది. ఆ స్ఫూర్తితోనేబీసీల అవగాహన, ఉద్యమాలు ఎగిసి పడాలి. బీసీ విద్యావంతులు, ఉపాధ్యా యులు, ప్రొఫెసర్లు విస్తృతంగా బీసీలలో అవగాహన కల్పించే పనికి మరింత ముమ్మర కృషి చేయాలి.

ప్రధానంగా బీసీ యువత ఈ బాధ్య తను భుజం మీద వేసుకోవాలి. నెత్తుటిచుక్క చిందించకుండా బీసీల సంపూర్ణ హక్కుల సాధన దిశగా బీసీ యువత కదలాలి. బీసీల సంపూర్ణ స్వాతంత్ర్యం సాధించే ఉద్యమాలలో బీసీ యువత కీలక పాత్రధారి కావాలి. పలు పార్టీలుగా చీలి పోయిన బీసీలంతా ఒక్కతాటిపైకి వచ్చి నిలవాల్సిన సమయం ఆసన్నమైంది. బీసీల కులగణన జరిపి, స్థానిక సంస్థల నుంచి అసెంబ్లీ, పార్లమెంటుల్లో వారి వాటా వారు పొందేంత వరకు విశ్రమించ కూడదు. బీసీ కార్మిక, కర్షక, విద్యార్థి, మేధావుల ఐక్యత వర్ధిల్లేవిధంగా ఉద్యమాలు జరగాలి. 'బీసీలం ఇక ఎంతమాత్రం పాలితులం కాదు పాలకులమ'ని నిరూపించేదాకా విశ్రమించ కూడదు. 'చట్టసభల్లోసమ ప్రాధాన్యం' అన్న ఏకవాక్య నినాదమే ప్రతి బీసీ స్వప్నం, లక్ష్యం కావాలి.

## మన సైన్యం పరాక్రమం భావితరాలకు గొప్ప ప్రేరణ: మోదీ

న్యూఢిల్లీ మే 13 (తెలుగురాష్ట్రం ప్రతినిధి)

అదంపూర్: భారత్ మూడు విధానాలకు సిద్ధమైందని.. ఉగ్రదాడి జరిగితే నచ్చిన సమయంలో నచ్చినట్లు భారత్ దాడి చేస్తామని.. ఉగ్రవాదులు, ఉగ్రవాదానికి మద్దతిచ్చే వారిని వేర్వేరుగా చూడమని ప్రధాని నరేంద్ర మోదీ అన్నారు. మంగళవారం అండంపూర్‌లో అపరేషన్ సిందూర్‌లో పాల్గొన్న భారత సైనికులను ఆయన కలిసి ప్రశంసించారు. అనంతరం ఆయన.. 'భారత మాతాకీ జై'.. 'వందేమాతరం' నినాదాలతో ప్రసంగం ప్రారంభించారు. "మన సైనికులు యుద్ధక్షేత్రంలోనూ భారత్ మాతాకీ జై నినాదాలు చేశారు. భారత్ మాతాకీ జై నినాదం శత్రువుల చెవుల్లో గింగిరాలు తిరుగుతోంది" అని పేర్కొన్నారు.త్రివిధదళాలు ఎవరి బాధ్యత వారు అద్భుతంగా నిర్వహించారని.. వాయుసేన పాక్‌లోకి చొచ్చుకెళ్లి దాడులు చేసిందని అన్నారు. ఆపరేషన్ సిందూర్.. భారత్-పాక్ మధ్య కొత్త ప్రమాణాలు నిర్దేశించిందని మోదీ స్పష్టం చేశారు. ఉగ్రవాదం అంతం చేస్తామంటూ మన సైన్యం శపథం చేసిందని తెలిపారు. మన సైన్యం చూపిన శక్తిసామర్థ్యాలను ఎంత ప్రశంసించినా తక్కువే అని, అది చూసి తన జన్మ ధన్యమైంది వెల్లడించారు.. మన సైన్యం శక్తి సామర్థ్యాలు భావితరాలకు గొప్ప ప్రేరణ అని.. ఈ వీర భూమి నుంచి వీర సైనికులందరికీ సెల్యూట్ చేస్తున్నా అని తెలిపారు. మన సైనికుల వల్ల ఆపరేషన్ సిందూర్ నినాదం ప్రపంచమంతా మార్మోగుతుందని.. ప్రతీ భారతీయుడు సైన్యానికి మద్దతుగా నిలబడ్డాడు, కృతజ్ఞతలు చెబుతున్నాడని స్పష్టం చేశారు. భారత సైన్యం భారత సరిహద్దుల రక్షణకు ఇనుపగోడలా నిలబడి పాక్‌ను ఉక్కిరిబిక్కిరి చేసిందని ప్రధాని పేర్కొన్నారు. బీఎస్ఎఫ్, ఇతర పారామిలిటరీ దళాలు సరిహద్దుల్లో అద్భుత పనితీరు చూపించాయని కొనియాడారు. మన సైనిక స్థావరాలు, ఇతర సైనిక వ్యవస్థల సమీపంలోకి కూడా పాక్ రాలేకపోయిందని.. మళ్లీ ఉగ్రదాడి జరిగితే భారత్ సమాధానం ఎలా ఉంటుందో పాక్‌కు అర్థమైందని పేర్కొన్నారు.

## • ఏపీ మద్యం కుంభకోణం


# కీలక నిందితుడు అరెస్ట్

▸▸ ఏపీ మద్యం కుంభకోణం కేసులో కీలక పరిణామం చోటు చేసుకుంది.

అమరావతి మే 13 (తెలుగురాష్ట్రం ప్రతినిధి)

**ఏపీ మద్యం కుంభకోణం కేసులో కీలక పరిణామం చోటుచేసుకుంది. ఈ కేసులో నిందితుడిగా ఉన్న బాలాజీ గోవిందప్పను సిట్ అధికారులు అరెస్ట్ చేశారు. పక్కా సమాచారంతో మైసూరులో ఆయన్ను అరెస్ట్ చేసి విజయవాడకు తీసుకొస్తున్నారు. గోవిందప్ప భారతీ సిమెంట్స్ పూర్తికాలపు డైరెక్టర్‌గా ఉన్నారు.**

మద్యం కుంభకోణం కేసులో విచారణకు హాజరుకావాలంటూ గోవిందప్పతో పాటు సీఎంవో మాజీ కార్యదర్శి ధనుంజయరెడ్డి, మాజీ సీఎం జగన్ ఓఎస్డీ కృష్ణమోహన్‌రెడ్డికి మూడురోజుల క్రితం సిట్ అధికారులు నోటీసులు ఇచ్చారు. ఈ ముగ్గురినీ విజయవాడ కమిషనరేట్‌లోని సిట్ కార్యాలయంలో ఆదివారం ఉదయం 10 గంటలకు విచారణకు హాజరు కావాలని ఆదేశించారు. ఈ ముగ్గురూ నోటీసులను బేఖాతరు చేస్తూ విచారణకు గైర్హాజరయ్యారు. ఇప్పటికే వీరి ముందస్తు బెయిల్ పిటిషన్‌ను హైకోర్టు కొట్టేసింది. సుప్రీంకోర్టు సైతం అరెస్టు నుంచి వీరికి మధ్యంతర రక్షణ ఇవ్వడానికి నిరాకరించింది. జగన్‌కు బాలాజీ గోవిందప్ప, ధనుంజయరెడ్డి, కృష్ణమోహన్‌రెడ్డి అత్యంత సన్నిహితులు. 'మద్యం సరఫరా కంపెనీలు, డిస్టిలరీల నుంచి ముడుపులు వసూలు చేయడం, ఆ సొమ్మును డొల్ల కంపెనీలకు మళ్లించడంలో కృష్ణమోహన్‌రెడ్డి, గోవిందప్పలతో పాటు ధనుంజయరెడ్డి పాత్ర ఉంది. ముడుపులుగా ఎంత మొత్తం చెల్లించాలనేదానిపై ఈ ముగ్గురూ తరచూ హైదరాబాద్, తాడేపల్లిలో మద్యం సరఫరా కంపెనీలు, డిస్టిలరీల యజమానులతో సమావేశమయ్యేవారు'





అని సిట్ ఇప్పటికే తేల్చింది. మద్యం ముడుపుల సొమ్మును రాజ్ కెసిరెడ్డి వీరికి చేరవేస్తే.. వీరు దాన్ని జగన్‌కు అందజేసేవారని ఇప్పటివరకూ అరెస్టైన నిందితులకు సంబంధించిన రిమాండ్ రిపోర్టుల్లో ప్రస్తావించింది. ఈ నేపథ్యంలో మైసూరులో బాలాజీ గోవిందప్పను సిట్ అరెస్ట్ చేసింది.

## చల్లని కబురు.. అండమాన్‌ను తాకిన నైరుతి రుతుపవనాలు

న్యూఢిల్లీ మే 13 (తెలుగురాష్ట్రం ప్రతినిధి)

**గ్రీష్మంతో మాడుతున్న దేశానికి చల్లని కబురు వచ్చేసింది. దేశానికి అత్యధికంగా వర్షపాతానిచ్చే నైరుతి రుతుపవనాలు మరింత చురుగ్గా కదులుతున్నాయి. మంగళవారం మధ్యాహ్నం నాటికి అవి దక్షిణ అండమాన్ సముద్రం, నికోబార్ దీవులు, దక్షిణ బంగాళాఖాతానికి చేరినట్లు భారత వాతావరణ విభాగం వెల్లడించింది. రుతుపవనాల ఆగమనం దృష్ట్యా గత రెండు రోజులుగా నికోబార్ దీవుల్లో భారీ వర్షాలు కురుస్తున్నాయని పేర్కొంది.**

రానున్న మూడు, నాలుగు రోజుల్లో అండమాన్ నికోబార్ దీవులంతటితో పాటు దక్షిణ అరేబియా సముద్రం, బంగాళాఖాతం మధ్య వరకు విస్తరించేందుకు వాతావరణ పరిస్థితులు అనుకూలంగా ఉన్నాయని ఐఎండీ వెల్లడించింది. మే 27 నాటికి ఈ రుతుపవనాలు కేరళను తాకే అవకాశం ఉన్నట్లు



ఇప్పటికే వాతావరణ శాఖ అంచనా వేసిన సంగతి తెలిసిందే. సాధారణంగా జూన్ 1 నాటికి రుతుపవనాలు పలకరిస్తుంటాయి. ఈ సారి మాత్రం అంతకంటే ముందుగానే వచ్చేందుకు అవకాశాలు కన్పిస్తున్నాయి. అలా జరిగితే 2009 తర్వాత రుతుపవనాలు అంచనాల కంటే ముందుగా రావడం మళ్లీ ఇప్పుడే అవుతుంది. ఆ ఏడాది మే 23నే నైరుతి రుతుపవనాలు కేరళను తాకాయి. ఈ సారి సాధారణం కంటే ఎక్కువ వర్షపాతం నమోదయ్యే అవకాశం ఉందని వాతావరణ శాఖ తెలిపింది. ఎన దేశంలో 52% నికర సాగు భూమికి ఇప్పటికీ వర్షపాతమే ప్రధాన ఆధారం. దేశ మొత్తం వ్యవసాయ ఉత్పత్తిలో ఈ సాగు భూమి నుంచి ఏకంగా 40% దిగుబడి వస్తుంది. అందుకే భారత ఆహార భద్రత, ఆర్థిక స్థిరత్వంలో నైరుతి రుతు పవనాలు కీలక పాత్ర పోషిస్తాయి. దేశవ్యాప్తంగా తాగునీరు, విద్యుత్ ఉత్పత్తికి కీలకమైన జలాశయాలను తిరిగి నింపడానికి, దేశ జీడీపీ తోడ్పాటుకు ఇది ఎంతో ముఖ్యం.

## రాష్ట్రానికి వచ్చేందుకు 91 పెద్ద కంపెనీలు సిద్ధం..

అమరావతి మే 13 (తెలుగురాష్ట్రం ప్రతినిధి)

రాష్ట్ర పారిశ్రామిక ప్రగతికి ఊతమిచ్చేందుకు ఏపీ ప్రభుత్వం నడుం బిగించింది. నూతన పరిశ్రమల స్థాపనకు ముందుకొస్తున్న సంస్థలకు సత్వర అనుమతులు, పూర్తిస్థాయి సహకారం అందించాలని రాష్ట్ర ఐటీ, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేశ్ అధికారులను ఆదేశించారు. రాష్ట్రంలో రూ.91,839 కోట్ల పెట్టుబడితో, 1,41,407 ఉద్యోగాలను కల్పించేందుకు సుమారు 91 దిగ్గజ సంస్థలు సిద్ధంగా ఉన్నాయని వెల్లడించారు. ఆ కంపెనీలకు అవసరమైన చేయూత అందించడంపై ఇవాళ అధికారులకు దిశానిర్దేశం చేశారు. ఉండవల్లిలోని తన నివాసంలో ఐటీ, ఎలక్ట్రానిక్స్, ఆర్టీజీఎస్ శాఖల ఉన్నతాధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించిన మంత్రి లోకేశ్, రాష్ట్రంలో యూనిట్లు ఏర్పాటు చేయడానికి ఆసక్తి చూపుతున్న ప్రతి పెద్ద కంపెనీకి ఒక నోడల్ ఆఫీసర్‌ను నియమించాలని స్పష్టం చేశారు. దీనివల్ల అనుమతుల ప్రక్రియ వేగవంతమై, సంస్థలు త్వరితగతిన కార్యకలాపాలు ప్రారంభించేందుకు వీలవుతుందని తెలిపారు. రాబోయే ఐదేళ్లలో ఐటీ, ఎలక్ట్రానిక్స్ రంగాల్లో 5 లక్షల ఉద్యోగాలు కల్పించడమే ప్రభుత్వ లక్ష్యమని పునరుద్ఘాటించారు. విశాఖపట్నం నగరాన్ని అత్యాధునిక ఐటీ హబ్‌గా తీర్చిదిద్దేందుకు సమగ్ర ప్రణాళికలు సిద్ధం చేయాలని, ఐటీ కంపెనీలకు చెల్లించాల్సిన ప్రోత్సాహకాల బకాయిలను తక్షణమే విడుదల చేయాలని, రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్ పనులను వేగవంతం చేయాలని ఆదేశించారు. పౌరసేవలను మరింత సులభతరం చేసే దిశగా, 'మన మిత్ర' యాప్‌లో అందుబాటులో ఉన్న 317 సేవలను నెలాఖరు నాటికి 400కు పెంచాలని మంత్రి లోకేశ్ ఆదేశించారు. ధృవపత్రాలకు బ్లాక్‌చెయిన్, క్యూఆర్ కోడ్ సాంకేతికత జోడించాలని, పన్నుల బకాయిల వివరాలను వాట్సాప్ ద్వారా తెలిపేలా ఏర్పాట్లు చేయాలని సూచించారు. ఆర్టీజీఎస్‌లో డేటా పాయింట్లు, కేపీఐలను ఇంటిగ్రేట్ చేసి, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ పథకాల సమాచారాన్ని రియల్ టైమ్‌లో పొందుపరచాలన్నారు. వాతావరణ సమాచారాన్ని ఎప్పటికప్పుడు అందించే వ్యవస్థను పటిష్టం చేయాలని, విశాఖలో జూన్ 9, 10 తేదీల్లో జరిగే ఈ-గవర్నెన్స్ జాతీయ సదస్సుకు విస్తృత ఏర్పాట్లు చేయాలని కోరారు. వివిధ ప్రభుత్వ శాఖల సమాచారాన్ని ఏకీకృతం చేసి, కృత్రిమ మేధ (ఏఐ) జోడించి ఒకే వెబ్‌సైట్‌లో అందుబాటులోకి తేవాలని, ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్‌ను సరళతరం చేయాలని మంత్రి సూచించారు. ప్రభుత్వానికి సంబంధించిన అన్ని జీవోలు, యాప్‌లను ఒకే వేదికపైకి తెచ్చి, ప్రజలకు అందుబాటులో ఉంచాలని స్పష్టం చేశారు. ఈ సమావేశంలో ఐటీ కార్యదర్శి కాటంనేని భాస్కర్, ప్రత్యేక కార్యదర్శి బి.సుందర్, ఈడీబీ సీఈఓ సాయికాంత్ వర్మ తదితరులు పాల్గొన్నారు.

## మన ఖజానా పెరగాలి..

ఆదాయ మార్గాలను అన్వేషించాలని కోరారు. నూతన ఎక్సైజ్ విధానం సత్ఫలితాలనిస్తున్నా, మరింత మెరుగుపడాలన్నారు. ప్రస్తుత ఆర్థిక సంవత్సరం (2024-25) మే 11 నాటికి కేంద్రం నుంచి రూ.12,717 కోట్లు మాత్రమే వచ్చాయని, ఇది గత ఏడాదితో పోలిస్తే 26 శాతం తక్కువని అధికారులు సీఎంకు వివరించారు. ఆదాయార్జన శాఖలన్నీ నిర్దేశిత లక్ష్యాలను అధిగమించి, రాష్ట్ర ఆర్థిక స్వావలంబనకు కృషి చేయాలని సీఎం చంద్రబాబు పిలుపునిచ్చారు.

## మురళీ నాయక్ కుటుంబానికి జగన్ ఆర్థిక సాయం

ఉంటామని జగన్ భరోసా ఇచ్చారు. వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ తరుపున మురళీ నాయక్ కుటుంబానికి వైఎస్ జగన్(%ూ జీుస్త్రుఅ%) రూ. 25 లక్షలు ఆర్థిక సాయం ప్రకటించారు. దేశ రక్షణలో ప్రాణత్యాగం చేసిన మురళీ నాయక్ ఆత్మకి శాంతి కలగాలని దేవుణ్ని ప్రార్థిస్తున్నట్లు వైఎస్ జగన్ చెప్పారు.మరోవైపు అమరులైన వీర జవాన్ల కుటుంబాలకు ఆర్థిక సాయం అందించే పద్ధతిని వైసీపీ ప్రభుత్వంలో మొదలుపెట్టామన్న వైఎస్ జగన్ ఈ ఆనవాయితీని కొనసాగించినందుకు టీడీపీ కూటమి ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. ఇక ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం(%ూఅస్త్రతీుూ ూతీుసవంష్ట్ర +శీజవతీఅఎవత్%) కూడా ఆర్మీ జవాన్ మురళీ నాయక్ కుటుంబానికి ఆర్థిక సాయం ప్రకటించిన సంగతి తెలిసిందే. రూ. 50 లక్షల ఆర్థిక సాయంతో పాటుగా మురళీ నాయక్ స్మారక చిహ్నాన్ని ఏర్పాటు చేయాలని ఏపీ ప్రభుత్వం నిర్ణయించింది. అలాగే మురళీ నాయక్ కుటుంబానికి 5 ఎకరాల వ్యవసాయ భూమి, 300 గజాల ఇంటి స్థలం ఇవ్వనున్నట్లు ప్రకటించింది. మురళీ నాయక్ కుటుంబ సభ్యులలో ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం ఇవ్వనున్నట్లు ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ప్రకటించారు. మురళీనాయక్‌కు చిన్నతనం నుంచే సైన్యంలో పనిచేయాలని కోరిక. అదే కోరికతో కష్టపడి ఆర్మీలో చేరారు. రైల్వేలో ఉద్యోగం వచ్చినా కూడా వదిలేసి అగ్నివీర్ కింద ఆర్మీలో చేరారు. 2022 డిసెంబరులో అగ్నివీర్‌గా ఎంపిక అయిన మురళీ నాయక్ తొలుత పంజాబ్, అస్సాంలలో పనిచేశారు. సరిహద్దుల్లో పాకిస్థాన్‌తో ఉద్రిక్తతల నేపథ్యంలో జమ్మూకశ్మీర్(%జీుఎఎబ ఖఅ ఖుంష్ట్రఎఅతీ%) వెళ్లిన మురళీ నాయక్ ఆపరేషన్ సిందూర్‌లో వీరమరణం పొందారు. మరోవైపు ఆర్మీ జవాన్ మురళీ నాయక్ అంత్యక్రియలను ఏపీ ప్రభుత్వం అధికారిక లాంఛనాలతో నిర్వహించింది.





# ఆపరేషన్ సిందూర్.. సైనికులతో ప్రధాని మోడీ..

న్యూఢిల్లీ మే 13 (తెలుగురాష్ట్రం ప్రతినిధి)
ఆపరేషన్ సిందూర్ లో పాల్గొన్న భారత సైనికులను ప్రధాని మోడీ కలిశారు. మంగళవారం ఉదయం ప్రధాని పంజాబ్‌లోని అదంపూర్ వైమానిక స్థావరాన్ని సందర్శించారు. అనంతరం ఆపరేషన్‌లో పాల్గొన్న సైనిక సిబ్బందితో ప్రధాని మాట్లాడారు. అదంపూర్ వైమానిక స్థావరాన్ని సందర్శించిన సందర్భంగా మోడీకి వైమానిక దళ అధికారులు ఆపరేషన్ గురించి వివరించినట్లు తెలుస్తోంది. మే 7వ తేది ఆపరేషన్ సిందూర్ పేరుతో పాకిస్తాన్, పాక్ ఆక్రమిత కాశ్మీర్ (PoK)లోని ఉగ్రవాద శిబిరాలపై భారత సాయుధ దళాలు వైమానిక దాడులు నిర్వహించిన సంగతి తెలిసిందే. తర్వాత భారత్-పాకిస్తాన్ మధ్య తీవ్ర ఘర్షణ వాతావరణం నెలకొంది. ఆ తర్వాత మే 10న రెండు దేశాలు తదుపరి సైనిక చర్యలను నిలిపివేయడానికి అంగీకరించాయి. అయితే, ఆపరేషన్ సిందూర్ ఇంకా ముగియలేదని, ఇది కేవలం విరామం మాత్రమేనని.. భవిష్యత్తులో తీసుకునే ఏ చర్య అయినా పూర్తిగా పాకిస్తాన్ ప్రవర్తనపై ఆధారపడి ఉంటుందని భారత్ హెచ్చరించింది.





# పాక్‌పై ఇక ద్వైపాక్షిక ఒత్తిడి..

## నేడు పలు దేశాలకు భారత్ స్పెషల్ బ్రీఫింగ్..!




దిల్లీ: ఉగ్ర ముఠాలకు అండగా ఉంటూ సీమాంతర ఉగ్రవాదాన్ని ప్రోత్సహిస్తున్న పాకిస్థాన్‌కు భారత్ గట్టిగా బుద్ధి చెప్పింది. 'ఆపరేషన్ సిందూర్'తో శత్రుదేశాన్ని అన్నివిధాలుగా దెబ్బతీసిన న్యూదిల్లీ.. ఇప్పుడు దాయాదిపై ద్వైపాక్షికంగా ఒత్తిడి తెచ్చేందుకు సిద్ధమైంది. ఈ క్రమంలోనే నేడు పలు దేశాల సైనిక రాయబారులకు కేంద్రం ప్రత్యేక బ్రీఫింగ్ ఇవ్వనుంది. మన దేశంలో ఉన్న యూకే సహా పలు దేశాల డిఫెన్స్ అధికారులు, రాయబారులకు కేంద్రం ఇప్పటికే సమన్లు పంపించింది. మంగళవారం మధ్యాహ్నం 3.30 గంటలకు దిల్లీలోని రక్షణశాఖ కార్యాలయంలో కీలక భేటీ నిర్వహించనుంది. ఇందులో 'ఆపరేషన్ సిందూర్'కు సంబంధించిన ముఖ్య వివరాలను ఆయా దేశాల ప్రతినిధులతో పంచుకోనుంది. ఉగ్రవాద నిర్మూలనలో భారత్ వేసిన ముందడుగు, అనంతరం చోటుచేసుకున్న పరిణామాల వివరాలను వారికి అందించనున్నట్లు సమాచారం.

పాక్‌పై మిలిటరీ చర్యకు కారణాలు చెప్పి.. మద్దతు కొనసాగించాలని ఆ దేశాలను కేంద్రం కోరనున్నట్లు తెలుస్తోంది. నేటి మధ్యాహ్నం జరిగే భేటీలో విదేశాంగ మంత్రి ఎస్ జైశంకర్, విదేశాంగ శాఖ కార్యదర్శి విక్రమ్ మిస్రీ, పలువురు ఉన్నతాధికారులు, రక్షణశాఖ అధికారులు పాల్గొననున్నట్లు తెలుస్తోంది.

### కేబినెట్ భేటీ

ఇక, బుధవారం కేంద్ర మంత్రివర్గం సమావేశం కానుంది. ఆపరేషన్ సిందూర్ నేపథ్యంలో ఈ భేటీకి ప్రాధాన్యం సంతరించుకుంది. భద్రతాపరంగా అనుసరించాల్సిన వ్యూహాలు, సైనిక సన్నద్ధతపై చర్చించే అవకాశాలున్నట్లు తెలుస్తోంది.

### 19న పార్లమెంటరీ కమిటీ సమావేశం

మరోవైపు విదేశాంగ పార్లమెంటరీ స్థాయి సంఘం సభ్యులతోనూ 'ఆపరేషన్ సిందూర్' వివరాలను కేంద్రం పంచుకోనుంది. మే 19వ తేదీన పార్లమెంటరీ కమిటీ ఛైర్మన్ శశిథరూర్ నేతృత్వంలో సమావేశం జరగనుంది. ఇందులో విదేశాంగశాఖ కార్యదర్శి విక్రమ్ మిస్రీ.. 'సిందూర్' వివరాలను సభ్యులకు వెల్లడించనున్నారు.

## పాక్‌తో సరిహద్దు ఉన్న నగరాలకు

# పలు విమానాలు రద్దు



జమ్మూ : కాల్పుల విరమణ ఒప్పందం జరిగినప్పటికీ పాకిస్థాన్ ఇంకా దాడులకు యత్నిస్తున్నట్లే కన్పిస్తోంది. సరిహద్దు ప్రాంతాల్లో సోమవారం రాత్రి మళ్లీ డ్రోన్లు కనిపించినట్లు కథనాలు వచ్చాయి. దీంతో అక్కడి ప్రజలు మరోసారి భయాందోళనకు గురవుతున్నారు. ఈ పరిణామాల నేపథ్యంలో దేశీయ విమానయాన సంస్థలు అప్రమత్తమయ్యాయి. పాక్‌తో సరిహద్దు పంచుకుంటున్న నగరాలకు పలు విమాన సర్వీసులను రద్దు చేస్తున్నట్లు ఎయిర్‌ఇండియా, ఇండిగో ప్రకటించాయి.

"తాజా పరిణామాలు, ప్రయాణికుల భద్రతను దృష్టిలో ఉంచుకుని జమ్మూ, లేహ్, జోధ్‌పుర్, అమృత్‌సర్, భుజ్, జామ్‌నగర్, చండీగఢ్, రాజ్‌కోట్ నగరాలకు మంగళవారం (మే 13) విమాన రాకపోకలు నిలిపివేస్తున్నాం. పరిస్థితులను నిశితంగా గమనిస్తున్నాం. అప్‌డేట్‌లను ఎప్పటికప్పుడు ప్రకటిస్తాం" అని ఎయిర్ ఇండియా తమ ప్రకటనలో వెల్లడించింది.

అటు ఇండిగో కూడా ఇదే విధమైన ప్రకటన చేసింది. "ప్రయాణికుల భద్రతే మాకు అత్యంత ప్రాధాన్యం. దీని వల్ల మీ ప్రయాణ ప్రణాళికలకు అంతరాయం ఏర్పడినప్పటికీ రద్దు చేయక తప్పట్లేదు. ప్రయాణికులకు కలిగిన అసౌకర్యానికి క్షమాపణ చెబుతున్నాం" అని కంపెనీ పేర్కొంది. శ్రీనగర్, లేహ్, రాజ్‌కోట్, చండీగఢ్, జమ్మూ, అమృత్‌సర్ ప్రాంతాలకు ఇండిగో విమాన సర్వీసులను నిలిపివేసింది.

వాస్తవానికి సరిహద్దు ప్రాంతాల్లో ఉద్రిక్త పరిస్థితులు కాస్త సద్దుమణిగినట్లు అనిపించడంతో సోమవారం నుంచి 32 ఎయిర్‌పోర్టులను తిరిగి అందుబాటులోకి తెచ్చిన సంగతి తెలిసిందే. దీంతో విమాన సేవలను పునరుద్ధరించేందుకు ఎయిర్‌లైన్లు కూడా సిద్ధమయ్యాయి. అయితే, జమ్మూకశ్మీర్‌లోని సాంబా సెక్టార్‌లో సోమవారం రాత్రి డ్రోన్ల కదలికలు కన్పించాయి. అటు పంజాబ్‌లోని జలంధర్‌లో ఓ నిఘా డ్రోన్‌ను కూల్చివేసినట్లు సైనిక బలగాలు ప్రకటించాయి. కలవరపడాల్సిందేమీ లేదని, పరిస్థితి పూర్తి నియంత్రణలోనే ఉందని వెల్లడించాయి. ఈ పరిణామాల నేపథ్యంలో దిల్లీ నుంచి అమృత్‌సర్‌కు వెళ్లాల్సిన ఇండిగో విమానాన్ని కొంతదూరం వెళ్లాక తిరిగి వెనక్కి మళ్లించారు. అనంతరం విమాన సర్వీసులు నిలిపివేస్తున్నట్లు ఇండిగో ప్రకటించింది. ఎయిర్‌ఇండియా కూడా ఇదే నిర్ణయాన్ని వెల్లడించింది.




డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా

తెలుగురాష్ట్రం దినపత్రిక

https://epaper.teluguraastram.com

బుధవారం 14 మే 2025

## కాళేశ్వరం - సరస్వతీ నది పుష్కరాలకు ఆర్టీసీ ప్రత్యేక బస్సులు



అమలాపురం, మే 13 (తెలుగురాష్ట్రం ప్రతినిధి)

మే 15 నుండి 26వ తేదీ వరకు జరగనున్న కాళేశ్వర సరస్వతీ నదీ పుష్కరాలకు వెళ్ళేందుకు భక్తుల సౌకర్యార్ధం ఏపిఎస్ ఆర్టీసీ అమలాపురం డిపో నుండి మే 18 వ తేది ఆదివారం ప్రత్యేక బస్సు సర్వీసులు నడుపుతున్నట్లు అమలాపురం డిపో మేనేజర్ చల్లా సత్యనారాయణ మూర్తి తెలిపారు. ఈ యాత్ర ప్యాకేజిలో వరంగల్, వేములవాడ, కొండగట్టు, ధర్మపురి, కాళేశ్వరం, రామప్ప దేవాలయాలతో పాటు ముఖ్యంగా సరస్వతి నదిలో పుష్కర స్నానం చేసేటట్లు ఏర్పాటు చేసారని తెలిపారు. అమలాపురం డిపో నుండి ఇంద్ర ఏసీ సర్వీసు కూడ ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఈ బస్సులకు ఆన్ లైన్ రిజర్వేషన్ సౌకర్యం కల్పించినట్లు, సూపర్ లగ్జరీ సర్వీసు నం:29999 రిజర్వేషన్ టికట్ కొరకు 9959225576, 9959225550, అసిస్టెంట్ మేనేజర్ 7013868687 ఫోన్ నంబర్లను సంప్రదించాలని తెలిపారు. సూపర్ లగ్జరీ బస్సు టికెట్ ఛార్జి ఒక్కరికీ రూ.2200, ఇంద్ర ఏ. సి. బస్సు టికెట్ ఛార్జి రూ.2700 అని తెలిపారు. బస్సు సామర్ధ్యానికి సరిపడా ప్రయాణికులు వస్తే వారి గ్రామం నుండి నేరుగా బస్సును బ్యాచ్ లా పంపిస్తామని , కాబట్టి ప్రయాణికులు అందరూ ఈ అవకాశాన్ని వినియోగించుకోవలసినదిగా కోరారు.సర్వీస్ నెంబర్ 29999ఆన్ – లైన్ లో కూడా రిజర్వేషన్ చేసుకోవచ్చునని డిపో మేనేజర్ మూర్తి తెలిపారు.

## కొత్తపేట కాపు టీచర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఏర్పాటు



ఆలమూరు, మే 13 (తెలుగురాష్ట్రం ప్రతినిధి)

కొత్తపేట నియోజకవర్గ కాపు టీచర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ నూతన కమిటీ ఎన్నిక ఏకగ్రీవంగా నిర్వహించారు.రావులపాలెంలోని శ్రీ కృష్ణదేవరాయ కాపు కళ్యాణ మండపం నందు కొత్తపేట నియోజకవర్గ స్థాయిలో ఈ సమావేశం సోమవారం నిర్వహించగా ఆలమూరు గ్రామానికి చెందిన ఉపాధ్యాయులు అద్దరి శ్రీనివాసరావు కొత్తపేట నియోజకవర్గ కాపు టీచర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడుగా ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.ప్రధాన కార్యదర్శిగా అడపా శ్రీనివాస్,ఆర్థిక కార్యదర్శిగా అక్కిరెడ్డి సూర్యనారాయణ ఎన్నికైనట్టు రాష్ట్ర ఉపాధ్యక్షులు చిక్కం మైనర్ బాబు తెలిపారు.ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన అధ్యక్షుడు అద్దరి మాట్లాడుతూ అధ్యక్షులుగా ఎన్నుకున్నందుకు ముందుగా కమిటీ సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు.ఈ అసోసియేషన్ ద్వారా పేద విద్యార్థులకు స్కాలర్షిప్ లను మంజూరు చేయడంతో పాటుగా,కాపు విద్యార్థుల అభ్యున్నతికి వారి బంగారు భవిష్యత్తుకు బాటలు వేసేందుకు కృషి చేస్తానన్నారు. అలాగే కాపు ఉపాధ్యాయుల ఐక్యతను చాటి చెప్పడం, వారి సమస్యలకు పరిష్కార మార్గాలను చూపడం వంటి తదితర అంశాలపై పోరాడుతానన్నారు. ముఖ్యంగా పేద విద్యార్థులు పట్ల తనదైన శైలిలో స్పందించి వారు భవిష్యత్తులో మరింత ఉన్నత స్థాయికి చేరుకోవడానికి కాత్వ తోడ్పడుతుందని తెలిపారు. అనంతరం వారు చేసే కార్యక్రమాలను సభ్యులకు వివరించారు.

## జొన్నాడ హెూమియోపతి ఆసుపత్రికి పూర్వవైభవం



ఆలమూరు, మే 13 (తెలుగురాష్ట్రం ప్రతినిధి)

ఎంతో ప్రాచుర్యం గల ఆలమూరు మండలం జొన్నాడ హెూమియోపతి వైద్యశాలకు గత వైభవం సంతరించుకుంది. గత కొన్ని ఏళ్లుగా ఈ ఆసుపత్రిలో వైద్యులు లేకపోవడంతో రోగులకు వైద్య సేవలు కరువయ్యాయి.ఈ పరిస్థితులలో జొన్నాడ మాజీ ఉప సర్పంచ్, టిడిపి నాయకుడు తాడి శ్రీనివాస్ రెడ్డి (బట్టి శ్రీను) ఈ ఆసుపత్రికి వైద్యులను నియమించాలంటూ కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు దృష్టికి తీసుకెళ్లడంతో వైద్యుల నియామకం జరిగింది.ఈ ఆసుపత్రికి డాక్టర్ మిధున్ (ఎండి), డాక్టర్ రవి రాజశేఖర్ (ఎండి) ఇద్దరు వైద్యులను నియమించారు. దీంతో వైద్యశాల ప్రజలకు అందుబాటులోకి వచ్చింది. కాగా ఈ ఆసుపత్రికి వచ్చే రోగులకు వైద్య పరీక్షలు నిర్వహించి వారికి మందులను అందించేందుకు తాడి శ్రీనివాసరెడ్డి సుమారు రూ.10 వేల ఆర్థిక సహాయంతో మందులను పూర్తిస్థాయిలో కొనుగోలు చేసి ఆసుపత్రి వైద్యులకు అందించారు. దీంతో హెూమియోపతి వైద్యం జొన్నాడ పరిసర గ్రామ ప్రజలకు అందుబాటులోకి వచ్చింది.

## సరస్వతి నది పుష్కరాలకు రావులపాలెం నుంచి ప్రత్యేక బస్సులు




రావులపాలెం, మే 13 (తెలుగురాష్ట్రం ప్రతినిధి)

సరస్వతీ నది పుష్కరాల సందర్భంగా ఏపీఎస్ ఆర్టీసీ రావులపాలెం డిపో నుంచి ఈనెల 15వ తేదీన రెండు ప్రత్యేక బస్సులు నడపుతున్నట్లు డిపో మేనేజర్ జి.జి.వి.రమణ తెలిపారు. వరంగల్, వేములవాడ, కొండగట్టు, ధర్మపురి, కాలేశ్వరం, రామప్ప దేవాలయాల దర్శనాలతో పాటు సరస్వతీ నదిలో పుష్కర స్నానం చేసే విధంగా ఏర్పాటు చేసామని తెలిపారు. టిక్కెట్ ధర రూ.2200 అని చెప్పారు. ప్రయాణికుల నుంచి విశేష స్పందన రావడంతో 20వ తేదీన మరో రెండు సూపర్ లగ్జరీ బస్సులు ఏర్పాటు చేసేందుకు ప్రణాళిక సిద్ధం చేసినట్లు తెలిపారు. ఈనెల 22వ తేదీన తిరిగి బస్సులు రావులపాలెం చేరుతాయని తెలిపారు. అలాగే వేసవి సెలవుల సందర్భంగా విహారయాత్రలకు, తీర్థయాత్రలకు ప్రత్యేక బస్సులు నడుపుటకు సిద్ధంగా ఉన్నామని చెప్పారు. కార్గో సేవలు కూడా మరింత విస్తృత పరిచామని ఒక కేజీ నుంచి 10 టన్నుల వరకు మామిడి, అరటి,కొబ్బరికాయలు, లగేజీ అతి తక్కువ ఛార్జీతో భద్రంగా హైదరాబాద్, విజయవాడ, గుంటూరు, విశాఖపట్నం, సాలూరు, విజయనగరం, బెంగళూరు పట్టణాలకు పంపించగలరని తెలిపారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. మరిన్ని వివరాలకు, అడ్వాన్స్ టికెట్ల కోసం డిపో మేనేజర్ - 9959225537, అసిస్టెంట్ మేనేజర్ - 7382911871, బస్ స్టేషన్ ఎంక్వైరీ - 9959225549 నెంబర్లను సంప్రదించాలని సూచించారు.

## ప్రజలకు మరింత చేరువగా పాలన

### - ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదికలో జాయింట్ కలెక్టర్ నిషాంతి



కొత్తపేట, మే 13 (తెలుగురాష్ట్రం ప్రతినిధి)

ప్రజలకు పాలనను మరింత చేరువ చేయడానికి ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థను రాష్ట్ర ప్రభుత్వం నెలకొల్పిందని జిల్లా జాయింట్ కలెక్టర్ టి.నిషాంతి స్పష్టం చేసారు. సోమవారం కొత్తపేట రెవెన్యూ డివిజనల్ అధికారి కార్యాలయంలో ఏర్పాటు చేసిన డివిజన్ స్థాయి ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమంలో నలుగురు అర్జీదారుల నుంచి అధికారులు వినతులు స్వీకరించారు. ఈ సందర్భంగా జిల్లా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ రహదారికి సంబంధించి ఒకటి, భూసమస్యలకు సంబంధించి మూడు అర్జీలు వచ్చాయన్నారు. అర్జీదారులు మండల స్థాయిలో సమస్యలను మండల స్థాయిలో డివిజన్ స్థాయి సమస్యలు డివిజన్ స్థాయిలోనే అధికారులకు నివేదించి పరిష్కార మార్గాలు కోరాలన్నారు. ప్రజా సమస్యల పరిష్కార వేదిక ద్వారా అర్జీదారులు సమర్పించే అర్జీని అధికారులు తమ సొంత సమస్యగా భావించి పరిష్కరించినప్పుడే ప్రభుత్వ లక్ష్యం నెరవేరుతుందన్నారు. అర్జీని స్వీకరించింది మొదలు నిర్దేశించిన గడువులో దరఖాస్తుదారుడు పూర్తిస్థాయి సంతృప్తి చెందేలా సమస్యను పరిష్కరించాలని అధికారులకు సూచించారు. మండలస్థాయిలో ఎంపీడీవో, తహసీల్దార్ తదితర అధికారులు ఆర్జీల పరిష్కారంలో ప్రత్యక్ష భాగస్వాములు కావాలని అప్పుడే ఆర్జీల పరిష్కారంలో నాణ్యతతో పాటు సంతృప్తి స్థాయి పెరుగుతుందన్నారు. అలాగే అర్జీదారుడికి తెలుగులో స్పష్టమైన వివరణతో ఎండార్స్మెంట్ ఇవ్వాలని సూచించారు. గడువు దాటిన అర్జీలు లేకుండా, ఒకే అంశంపై పదే పదే అర్జీలు నమోదు కాకుండా మెలకువలు పాటించాలన్నారు. అర్జీదారులు టోల్ ఫ్రీ నెంబర్ 1100 కు ఫోన్ చేసి సమస్యను నమోదు చేయవచ్చునని అదే విధంగా మీకోసం వెబ్ సైట్లో కూడా దరఖాస్తు చేసుకోవచ్చని చెప్పారు.ఈ కార్యక్ర మంలో కొత్తపేట ఆర్డీఓ పి.శ్రీకర్, తాహసిల్దార్ వై. రాంబాబు, ఎంపీడీవో ఎం.నరేష్ కుమార్ గన్నవరం, ట్రాన్స్ కో ఏడిఈ రాజు డివిజన్ స్థాయి అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## గోదావరి పుష్కరాల ఏర్పాట్లకు సిద్ధం కావాలి

### - కొత్తపేట ఎమ్మెల్యే సత్యానందరావు






కొత్తపేట, మే 13 (తెలుగురాష్ట్రం ప్రతినిధి)

గోదావరి పుష్కరాలు–2027 వేడుకలను విజయవంతంగా నిర్వహించేందుకు ఇప్పటి నుంచే అధికారులు ప్రణాళికాబద్ధంగా కృషి చేయాలని కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు సూచించారు. సోమవారం కొత్తపేట మండల పరిషత్ కార్యాలయంలో గోదావరి పుష్కరాలు –2027 ముందస్తు ఏర్పాట్లపై వివిధ శాఖల అధికారులతో ఎమ్మెల్యే సమీక్షించారు. రెవెన్యూ డివిజన్ పరిధిలోని గోదావరి తీరం వెంబడి ఉన్న పుష్కర ఘాట్లలో ముందస్తు ఏర్పాట్లలో భాగంగా స్నాన ఘట్టాలను భక్తులు పుణ్య స్నానాలు ఆచరించేందుకు అనువుగా తీర్చిదిద్దేందుకు అంచనాలు రూపొందించాలన్నారు. అదేవిధంగా భక్తులు తీర ప్రాంతంలో ప్రముఖ ప్రసిద్ధిగాంచిన దేవాలయాలను సందర్శించుకునేందుకు అవసరమైన ఏర్పాట్లపై కూడా దృష్టి సారించాలని సూచించారు. పుష్కర ఘాట్లు, దేవాలయాలకు వెళ్లే మార్గాలను భక్తుల రద్దీని దృష్టిలో ఉంచుకొని రాకపోకలకు అనువుగా తీర్చిదిద్దాలని సూచించారు. గోదావరి నది పుష్కరాలకు ఇంకా చాలా సమయం ఉన్నప్పటికీ అధికారులు ముందస్తుగానే ప్రణాళికలు రూపొందించి సిద్ధంగా ఉండాలని ఆదేశించారు.కొత్తపేట నియోజకవర్గంలోని గౌతమి, వశిష్ట గోదావరి నదులకు సంబంధించిన పుష్కర ఘాట్లలో అభివృద్ధి పనులకు ప్రణాళికలు సిద్ధం చేసి ఉంచుకోవాలని సూచించారు. ఘాట్ల వద్ద విద్యుత్ దీపాల ఏర్పాటు, రహదారుల నిర్మాణం, తదితర పనులకు ప్రణాళిక సిద్ధం చేయాలన్నారు.నియోజకవర్గంలోని అన్ని దేవాలయాలు ఆధ్యాత్మికత ఉట్టిపడేలా తీర్చిదిద్దాలని ఎమ్మెల్యే సత్యానందరావు అధికారులకు సూచించారు.ఈ కార్యక్రమంలో ఆర్డీఓ పి.శ్రీకర్, ఎంపీడీవో ఎం.నరేష్ కుమార్, తాహసిల్దార్ వై.రాంబాబు తదితరులు పాల్గొన్నారు

## సమగ్ర శిక్ష అదనపు పథక సమన్వయ అధికారిగా మమ్మీ



అమలాపురం, మే 13 (తెలుగురాష్ట్రం ప్రతినిధి)

అంబేద్కర్ కోనసీమ జిల్లా సమగ్ర శిక్ష అదనపు ప్రాజెక్టు కోఆర్డినేటర్గా జి.మమ్మీ మంగళవారం బాధ్యతలు చేపట్టారు.ఇప్పటి వరకు జిల్లా విద్యాశాఖాధికారి డాక్టర్ షేక్ సలీం బాషా ఏపీసీగా అదనపు బాధ్యతలు నిర్వర్తిస్తున్నారు. ప్రస్తుతం పూర్తి స్థాయిలో ఏపీసీగా మమ్మీని నియమిస్తూ సమగ్ర శిక్షా స్టేట్ ప్రాజెక్టు డైరెక్టరు శ్రీనివాసరావు ఉత్తర్వులు ఇచ్చారు. ఏపీసీగా మమ్మీ బాధ్యతలు స్వీకరించిన అనంతరం ఆమె జిల్లా జాయింట్ కలెక్టర్ టి.నిషాంతి, జిల్లా విద్యాశాఖాధికారి షేక్ సలీం బాషాలను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఏపీసీ మమ్మీ మాట్లాడుతూ సమగ్ర శిక్షా ఆధ్వర్యంలో జరుగుతున్న పథకాలను సమర్ధవంతంగా నిర్వహించేందుకు శక్తి వంచన లేకుండా కృషి చేస్తానని తెలిపారు.

## కాలువల మరమ్మత్తు పనులు త్వరితగతిన పూర్తి చేయాలి

### - జాయింట్ కలెక్టర్ నిషాంతి

అమలాపురం, మే 13 (తెలుగురాష్ట్రం ప్రతినిధి)




అంబేద్కర్ కోనసీమ జిల్లాలో ఖరీఫ్ సీజన్లో పూర్తి ఆయుకట్టుకు సమృద్ధిగా సాగు నీరు సరఫరా జరిగేలా పంట కాలువల మరమ్మత్తు పనులు పూర్తి చేయాలని సంబంధిత అధికారులను జిల్లా జాయింట్ కలెక్టర్ టి నిషాంతి ఆదేశించారు. మంగళవారం అమలాపురం కలెక్టరేట్ లో జలవనరులు, డ్రైనేజీ విభాగం, గోదావరి హెడ్ వర్క్స్ ఇంజనీర్లతో ఆమె సమావేశం నిర్వహించారు. రుతు పవనాలు వచ్చే లోపు జలవనరులు, విపత్తు నిర్వహణ స్పందన సంస్థ, నీటిపారుదల ఆయకట్టు అభివృద్ధి శాఖలు మంజూరు చేసిన నిధులతో చేపట్టాల్సిన మరమ్మత్తు, పూడికతీత పనులపై సమీక్షించారు. సెంట్రల్ డెల్టా, తూర్పు డెల్టా ప్రాంతాల్లో పురోగతిలో ఉన్న పనులు, మంజూరు కాబడి టెండర్ దశలో ఉన్న పనులపై అధికారులతో చర్చించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రుతుపవనాలు వచ్చే లోపు డ్రైనేజీల పూడికతీత పనులు పూర్తి చేసి పంటలు ముంపు బారిన పడకుండా సవ్యంగా మురుగునీరు దిగువకు పారేలా చర్యలు తీసుకోవాలని సూచించారు.వివిధ డ్రైనేజీలలో పూడిక తీత పనులు వేగవంతం చేసి జూన్ మొదటి వారానికి పూర్తి చేయాలని ఆదేశించారు. పూడికతీత పనులను వేగవంతం చేసి జిల్లాలో స్థిరీకరించబడిన పూర్తి ఆయకట్టుకు సాగునీరు అందించాలని ఆదేశించారు. రూ.10 లక్షల లోపు పనులను నామినేషన్ పద్ధతిన రూ.10 లక్షలు దాటిన పనులను టెండర్ ప్రాతిపదికన అత్యంత పారదర్శకంగా నిర్వహించాలని ఆమె స్పష్టం చేశారు. సమయం తక్కువగా ఉన్నందున వారం వారం సమీక్షలు నిర్వహిస్తూ ఆశించిన ప్రగతిని సాధించాలన్నారు. ఈ సమావేశంలో డిఆర్ఓ రాజకుమారి, గోదావరి హెడ్ వర్క్స్ ఈఈ కాశీ విశ్వేశ్వరరావు, జలవనరుల శాఖ సెంట్రల్ డివిజన్ ఈఈ బి. శ్రీనివాసరావు, డ్రైనేజీ విభాగం ఈఈ ఎం.వి.వి కిషోర్, డిఈలు, ఏఈలు పాల్గొన్నారు.

## వకుళమాత అన్న ప్రసాద భవన నిర్మాణానికి విరాళాలు



ఆత్రేయపురం, మే 13 (తెలుగురాష్ట్రం ప్రతినిధి)

కోనసీమ తిరుమలగా ప్రసిద్ధి చెందిన ఆత్రేయపురం మండలం వాడపల్లి శ్రీ వేంకటేశ్వర స్వామి వారి ఆలయంలో చేపట్టిన వకుళమాత అన్న ప్రసాద భవన నిర్మాణానికి మంగళవారం పలువురు దాతలు విరాళాలు అందజేసారు. తునికి చెందిన ధనలక్ష్మి జ్యుయలర్స్ యజమాని దాడిశెట్టి విష్ణుచక్రం, రామజ్యోతి దంపతులు, వారి కుటుంబ సభ్యులు రూ. 2,20,000 విరాళంగా సమర్పించారు. అలాగే అనకాపల్లికి చెందిన అడ్డగర్ల శ్రీనివాసరావు, కనకమహాలక్ష్మి దంపతులు, వారి కుటుంబ సభ్యులు రూ.1,00,008, పెనుగొండకి చెందిన డాక్టర్ అసు సత్య, అసు విగ్నేశ్వరరావు, భరత గాయత్రి దంపతులు రూ. 30,116 విరాళంగా అందజేసారు. ప్రత్యేక దర్శనం అనంతరం దాతలకు దేవస్థానం కార్యనిర్వహణాధికారి, డిప్యూటీ కమిషనర్ నల్లం సూర్య చక్రధరరావు ఆధ్వర్యంలో అర్చకులు వేదాశీర్వచనం చేసి స్వామి వారి చిత్ర పటాలు అందజేసి సత్కరించారు.స్వామి వారిని దర్శించుకున్న హైకోర్టు జడ్జి:వాడపల్లి శ్రీ వేంకటేశ్వర స్వామి వారిని మంగళవారం ఆంధ్రప్రదేశ్ హైకోర్టు అమరావతి జడ్జి జస్టిస్ కిరణ్మయి మండవ కుటుంబ సభ్యులతో కలిసి దర్శించుకున్నారు. ముందుగా ఏడు ప్రదక్షిణలు చేసి స్వామివారిని దర్శించుకున్నారు. ప్రత్యేక పూజలు నిర్వహించారు. దర్శనం అనంతరం వారికి దేవస్థానం అర్చకులు వేదాశీర్వచనం చేసి స్వామి వారి చిత్ర పటం అందజేసారు.

## 50 వేల మంది పేదలకు ఉచితంగా కంటి ఆపరేషన్ చేసిన ప్రొఫెసర్ జయరాజ్. ప్రొఫెసర్ తేనేటి జయరాజు రచించిన పుస్తకావిష్కరణ.....



**ఏలూరు మే13 (తెలుగురాష్ట్రం ప్రతినిధి)**

ప్రముఖ వైద్యులు కంటి శాస్త్రి చికిత్స నిపుణులు ప్రొఫెసర్ తేనేటి జయరాజు సియా చరిత్ర మనసుంటే మార్గం ఉంటుంది అనే పుస్తకావిష్కరణ కార్యక్రమం సందర్భంగా జరిగిన సభలో కేంద్ర మాజీ మంత్రి టీడీ శీలం తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి పాతర్ల రమేష్ లు పాల్గొని ప్రసంగించారు ఈ సందర్భంగా జరిగిన సభకు కంటి శాస్త్ర నిపుణులు డాక్టర్ తేనేటి జయరాజు గారు అధ్యక్షత వహించారు 1992 నుండి విశాఖ విజయనగరం శ్రీకాకుళం తూర్పుగోదావరి పశ్చిమగోదావరి జిల్లాలో పేదలకు 50 వేల కంటి ఆపరేషన్లు ఉచితంగా చేసి తన సేవలో పేదలకు అంకితం చేశారని రమేష్ అన్నారు నిరుపేదలైన 50 వేల మంది పేద ప్రజలకు కంటి చూపులు ప్రసాదించిన డాక్టర్ జయరాజును ఆయన ఈ సందర్భంగా అభినందించారు ఈ కార్యక్రమంలో డాక్టర్ జయరాజ్ తో పాటు ప్రొఫెసర్ జొన్నాడ ఆనంద వరప్రసాద్ ప్రముఖ సైంటిస్ట్ పోలుమూరి స్వామి కుమార్ హైకోర్టు న్యాయవాది మేడూరి వరప్రసాద్ వడ్డేశ్వరము ప్రసాదరావు తేనేటి సందీప్ తదితరులు పాల్గొన్నారు

## బాల త్రిపుర సుందరి అమ్మవారి వార్షికోత్సవ పూజలు ప్రారంభం



**భీమవరం, మే 13 (తెలుగురాష్ట్రం ప్రతినిధి)**

భీమవరం మెంటేవారి తోటలోనిశ్రీబాల త్రిపుర సుందరి అమ్మవారి ఆలయ వార్షికోత్సవాలు మంగళవారం ప్రారంభమైయ్యాయి. ఆలయ అభివృద్ధి కమిటీ పర్యవేక్షణలో మద్దాల సత్యనారాయణ, లక్ష్మీ బ్రహ్మాజీ దంపతులు, మిరెడ్డి వెంకటేశ్వర రావు, శ్రీమతి హేమ దంపతులచే ఆలయ అర్చకులు అమ్మవారికి లలితా పారాయణం, హారతులు, నీరాజన మంత్ర పుష్పాలతో మహాన్యాస పూర్వకంగా అభిషేకాలను నిర్వహించారు. అనంతరం అమ్మవారికి కలశాలతో పూజ చేసి ప్రత్యేక అలంకరణ చేశారు. మూడురోజులపాటు అమ్మవారికి వార్షిక పూజలు జరుగుతాయని ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు. అధిక సంఖ్యలో భక్తులు అమ్మవారిని దర్శించుకున్నారు.

## శ్రీవారికి సాంప్రదాయబద్ధంగా పవళింపు సేవ



**భీమవరం, మే 13 (తెలుగురాష్ట్రం ప్రతినిధి)**

భీమవరం జెపి రోడ్డులోని శ్రీపద్మావతి వెంకటేశ్వర స్వామికి సాంప్రదాయబద్ధంగా పవళింపు సేవ నిర్వహించారు. ఆలయ చైర్మన్ మంతెన రామ్ కుమార్ రాజు, కాకులపాటి వీర రాఘవరావు దంపతులచే స్వామివారికి ప్రత్యేక పూజలను నిర్వహించారు. ఆలయ అర్చకులు పండితులు నీరాజన మంత్ర పుష్పాలతో శ్రీవారికి పవళింపు సేవ కార్యక్రమాన్ని నిర్వహించామని ఆలయ ఈవో ముదునూరి సత్యనారాయణ రాజు అన్నారు. అధిక సంఖ్యలో భక్తులు స్వామివారిని దర్శించుకున్నారు.

## రహదారుల మరమ్మత్తులు త్వరితగతిన పూర్తి చేయాలి

### -ఎమ్మెల్యే రోషన్



**చింతలపూడి, మే 13 (తెలుగురాష్ట్రం విలేకరి):**

చింతలపూడి నియోజవర్గంలో రహదారుల మరమ్మతుకు చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే రోషన్ కుమార్ అధికారులను ఆదేశించారు. మంగళవారం క్యాంపు కార్యాలయంలో ఆర్ అండ్ బి ఉన్నతాధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. నియోజకవర్గంలో మరమ్మతులు చేపట్టాల్సిన 36 రహదారులు గుర్తించగా 28 రహదారుల్లో పనులు పూర్తి చేసామని 4 రోడ్లు పురోగతిలో ఉన్నట్లు అధికారులు తెలిపారు.నిధులు మంజూరైన రహదారులకు సంబంధించి టెండర్ల ప్రక్రియను త్వరితగతిన పూర్తి చేయాలని అధికారులు ఆదేశించారు. సమావేశంలో ఆర్ అండ్ బి ఎస్ సి భరత్ రత్న, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ లు, డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ లు ,నాలుగు మండలాలకు చెందిన పార్టీ అధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే ఘంట.మురళి రామకృష్ణ, మాజీ ఏఎంసీ చైర్మన్ జె.ముత్తారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఆకస్మిక విపత్తులపై మాక్ డ్రిల్.

**-ఏలూరు కలెక్టరేట్ లో మాక్ డ్రిల్స్ నిర్వహణ.-మాక్ డ్రిల్స్ ద్వారా భవిష్యత్ లో జరిగే నష్టాన్ని అరికట్టవచ్చు..-జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి.**



**ఏలూరు మే13 (తెలుగురాష్ట్రం ప్రతినిధి)**

ప్రకృతి వైపరిత్యాలు, అగ్నిప్రమాదాలు, వరదలు వంటి సంక్షోభాలను ఎదుర్కోవడంతోపాటు పరిసర ప్రాంతాల్లోని ప్రజలను అప్రమత్తంచేసి అవగాహన కల్పించేందుకు మాక్ డ్రిల్స్ ఉపయోగపడుతుందని జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి చెప్పారు.మంగళవారం ఏలూరు కలెక్టరేట్ లో అనుకోని విపత్తులు సంభవించినప్పుడు ఎదుర్కొనేందుకు ఉద్యోగులు, ప్రజల్లో అవగాహన తీసుకువచ్చేందుకు సంబంధిత శాఖలు మాక్ డ్రిల్స్ నిర్వహించారు. రాష్ట్ర విపత్తుల నిర్వహణ సంస్థ జారీచేసిన మార్గదర్శకాలకు అనుగుణంగా మాక్ డ్రిల్ నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ వెట్రిసెల్వి మాట్లాడుతూ మాక్ డ్రిల్ నిర్వహణ వల్ల ప్రజల భద్రత, సన్నద్ధతను గణనీయంగా మెరుగుపడుతుందన్నారు. విపత్తు సమయంలో తీసుకోవల్సిన చర్యల గురించి అవగాహన కల్పించి తద్వారా ప్రజలు గంధరగోళానికి గురికాకుండా త్వరగా స్పందించగలరన్నారు. మాక్ డ్రిల్ సమయంలో సురక్షిత ప్రాంతాలకు చేరడం, స్వీయ రక్షణకు టెక్నికల్ ను నేర్చుకోవచ్చన్నారు. ఈ డ్రిల్స్ ద్వారా అత్యవసర సేవలైన అగ్నిమాపకదళం, ఎస్ డి ఆర్ఎఫ్, పోలీసులు, వైద్య బృందాల సమన్వయాన్ని మెరుగుపరుస్తాయన్నారు. ఇది వాస్తవ సంఘటనలో సమర్ధవంతమైన రక్షణ చర్యలకు దోహదపడుతుందన్నారు. మాక్ డ్రిల్స్ ద్వారా భవిష్యత్ లో జరిగే నష్టాన్ని అరికట్టవచ్చన్నారు. మాక్ డ్రిల్స్ నిర్వహణ కార్యక్రమాన్ని కన్నులకు కట్టినట్లుగా చూపించిన సంబంధిత అధికారులు..ఏలూరు కలెక్టరేట్ లో నిర్వహించిన మాక్ డ్రిల్స్ నిర్వహణ కార్యక్రమాన్ని కన్నులకు కట్టినట్లుగా సంబంధిత అధికారులు చూపించారు. అగ్నిమాపక సేవలు, ఎస్డిఆర్ఎఫ్, పోలీసులు, వైద్య ఆరోగ్యశాఖ, శిక్షణ పొందిన ఆపదమిత్ర వాలంటీర్లు, ఎన్ సిసి, విద్యుత్ శాఖ, తదితర బహుళవిభాగాలు మాక్ డ్రిల్స్ లో పాల్గొన్నాయి. ఎస్డిఆర్ఎఫ్ సిబ్బంది రక్షణ భద్రత కలిగివుండి ప్రభావిత భవనాల నుండి వ్యక్తులను రక్షించారు. సహాయక చర్యల్లో మెట్లు, నిచ్చెనలు ద్వారా గాయపడిన వారిని తీసుకువచ్చి తాత్కాలిక వైద్య శిబిరంలో ప్రథమ చికిత్స అందించి వెంటనే అంబులెన్స్ లో ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. జిల్లా వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో సిపిఆర్, స్ట్రెచర్ వినియోగం, అత్యవసర వైద్యం అందించడంపై అవగాహన కల్పించారు. కలెక్టరేట్ పై అంతస్థులో అగ్నిప్రమాదం సంభవించింది మొదలు నిచ్చెన ఆసరాగా భవనంపైకి విపత్తు స్పందన సిబ్బంది చేరుకుని ప్రమాదంలో చిక్కుకున్నా వారిని క్రిందికి తీసుకువచ్చి తక్షణం వైద్య సహాయం అందించేందుకు 108 వాహనాలు ద్వారా ఆసుపత్రికి తరలించడం వంటి అంశాలను అగ్నిమాపక సిబ్బంది మాక్ డ్రిల్ చేశారు. ఈ కార్యక్రమాలను అన్నింటిని జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి స్వయంగా పర్యవేక్షించారు. కార్యక్రమంలో జిల్లా రెవిన్యూ అధికారి వి. విశ్వేశ్వరరావు, జిల్లా ఫైర్ ఆఫీసరు సిహెచ్. రత్నబాబు, 3 టౌన్ సిఐ కోటేశ్వరరావు ఎపిఇపిడిఎసిఎల్ ఎస్ఇ పి. సాల్మన్ రాజు, డిసిహెచ్ఎస్ డా. పాల్ సతీష్ కుమార్, ఎన్.టి.ఆర్. ఆరోగ్యశ్రీ జిల్లా కో-ఆర్డినేటర్ డా. రాజీవ్, సెట్ వెల్ సిఇఓ ప్రభాకర్, బి.సి. కార్పోరేషన్ ఈడి ఆర్.వి. నాగరాణి, కలెక్టరేట్ ఏవో నాంచారయ్య, తహశీల్దారు జి. శేషగిరి, కలెక్టరేట్ సిబ్బంది, ఎన్ సిసి, ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు, తదితరులు పాల్గొన్నారు.




# సారా నిర్మూలనకు నవోదయం 2.0

**-నాటుసారాతో అన్నీ అనార్ధాలే.-నాటుసారా నేరాలకు సంబంధించి 14405 టోల్ ఫ్రీ నెంబరుకు కాల్ చేయండి.-జిల్లా కలెక్టర్ కె.వెట్రిసెల్వి**



**ఏలూరు మే13 (తెలుగురాష్ట్రం ప్రతినిధి)**

సారాను పూర్తిస్థాయిలో నిర్మూలించి జిల్లాను నాటు సారాయి రహితంగా తీర్చిదిద్దేందుకు ఎక్సైజ్ అధికారులు,సిబ్బంది అంకితభావంతో పనిచేయాలని జిల్లా కలెక్టర్ కె.వెట్రిసెల్వి సూచించారు. మంగళవారం స్థానిక కలెక్టరేట్ గోదావరి సమావేశ మందిరంలో ఎక్సైజ్ డిసి బి. శ్రీలత తో కలిసి జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి నవోదయం(నాటుసారా నిర్మూలన) కార్యక్రమం ప్రగతి, నాటు సారా వల్ల కలిగే అనర్ధాలపై సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ కె.వెట్రిసెల్వి మాట్లాడుతూ రాష్ట్రాన్ని సారా రహితంగా మార్చాలని ప్రభుత్వం నవోదయం 2.0 కార్యక్రమాన్ని ప్రారంభించి లక్ష్యాన్ని నిర్ధేశించిందన్నారు. సారా తయారీ, విక్రయాలతో జీవనం సాగించేవారు ఇకపై ఆపనులు మానుకోవాలని సూచించారు. నవోదయం 2.0 కార్యక్రమం ద్వారా అర్హులైన వారికి ప్రత్యామ్నాయంగా గొర్రెలు, ఆవులు పట్టించి ఇవ్వడం, దుకాణాలు, తదితర పనులతో ఉపాధిపొందేలా బ్యాంకు రుణాలు ఇప్పించేందుకు సహకరించడం జరుగుతుందన్నారు. సారా తయారీ, రవాణా విక్రయాలు కొనసాగించేవారిపై ఇకపై కఠిన చర్యలు ఉంటాయని, తొలుత తహశీల్ధారు వద్ద రూ. లక్ష పూచీకత్తుతో బైండోవర్ చేయడం జరుగుతుందన్నారు. తర్వాత ఏడాది పాటు బెయిల్ రాకుండా పిడి యాక్ట్ నమోదు అవుతుందన్నారు. ఎక్కడైనా నాటుసారా తయారుచేసినా, రవాణా చేసినా, నిల్వచేసినా, అమ్మకాలు జరిపినా 14405 టోల్ ఫ్రీ నెంబరుకు కాల్ చేయవచ్చని, సమాచారం ఇచ్చిన వారి వివరాలు గోప్యంగా ఉంచబడతాయన్నారు. సంబంధిత టోల్ ఫ్రీ నెంబర్ ను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకువెళ్లాలన్నారు. మద్యపాన అనర్ధాలపై అవగాహన కలిగించేందుకు ర్యాలీలు నిర్వహించాలన్నారు.నాటుసారా తయారుచేసినా, విక్రయించినా చట్టరీత్యా నేరమన్నారు. 8 సంవత్సరాలు జైలు శిక్షతోపాటు రూ. 5 లక్షలు జరిమానా విధించబడుతుందన్నారు. సారాయి తయారీకి ఉపయోగించే ముడిపదార్ధాలు విక్రయించే వారిపై నిరంతరం నిఘా ఉంటుందన్నారు. ఎక్సైజ్ డిప్యూటీ కమిషనర్ బి.శ్రీలత మాట్లాడుతూ జిల్లాలో సారాయి ఉనికి కలిగి ఉందని గుర్తించబడిన 142 గ్రామాల్లో ఇప్పటికే 113 గ్రామాల్లో నాటు సారాయి నిర్మూలించడం జరిగిందన్నారు. మిగిలిన 29 గ్రామాల్లో మే 31వ తేదీ లోపు నాటు సారాయి నిర్మూలించడం జరుగుతుందన్నారు.జిల్లా మద్య నిషేధ అబార్కి అధికారి ఏ. ఆవులయ్య, ఎక్సైజ్ అసిస్టెంట్ కమిషనర్ నాగ ప్రభు కుమార్,అసిస్టెంట్ ఎక్సైజ్ సూపరింటెండెంట్ పాండురంగారావు, సిఐ లు రమేష్, ధనరాజు తదితరులు పాల్గొన్నారు.



## గుంటుపల్లిలో వెంకటేశ్వర స్వామి కళ్యాణం



**కామవరపుకోట, మే 13 (తెలుగురాష్ట్రం విలేకరి):**

కామవరపుకోట మండలం గుంటుపల్లి కొండపై స్వయంభుగా వెలసిన శ్రీ వెంకట లక్ష్మీనారాయణ స్వామి వారి కళ్యాణం సోమవారం సాయంత్రం నేత్రపర్వంగా నిర్వహించారు. పూజారి పామర్తి వెంకన్న బాబు నిర్వహణలో అర్చకులు నాగ ఆదిశేషు ఆధ్వర్యంలో కళ్యాణం అంగరంగ వైభవంగా నిర్వహించారు. వేముల సాయిబాబా దంపతులు కళ్యాణతంతు, పూజాధికాలు నిర్వహించారు. భక్తులు కల్యాణ కార్యక్రమాన్ని వీక్షించి తన్మయత్వం పొందారు. కళ్యాణ అనంతరం భక్తులకు కళ్యాణపు అక్షింతలు అందజేశారు. కళ్యాణ అనంతరం పామర్తి రామకోటేశ్వరరావు ఆధ్వర్యంలో నిర్వహించిన భక్తి రంజని కార్యక్రమం శ్రోతలను ఆకట్టుకుంది. భక్తులకు అన్నదానం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ గోరింక దాసు, కంటమనేని అంజి మూర్తి, బేతిన వెంకటరావు తదితరులు పాల్గొన్నారు.

## పోలవరంలో జానపద కళాజాత



**పోలవరం, మే13(తెలుగు రాష్ట్రం విలేకరి):**

పోలవరం మండల కేంద్రంలో స్థానిక బస్ షెల్టర్ వద్ద ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఎయిడ్స్ నియంత్రణ సంస్థ జిల్లా వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో జానపద కళాజాత బృందం మంగళవారం ఎయిడ్స్ నియంత్రణపై అవగాహనా కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాటలు మాటల రూపకంలో ఎయిడ్స్ వ్యాధి నివారణ తీసుకోవలసిన జాగ్రత్తలు తదితర అంశాలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో జానపద కళాకారులు కళా కృష్ణ, యడ్ల వెంకట్రావు తదితరులు పాల్గొన్నారు. ఈ సం దర్భంగా జానపద కళాకారులు మాట్లాడుతూ జిల్లాలో 17 ప్రాంతాల్లో అవగాహనా కార్యక్రమాలు నిర్వహించి ఎయిడ్స్ పైఅవగాహన కల్పించడమే ప్రధాన లక్ష్యంగా జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు కళా ప్రదర్శన ఎయిడ్స్ అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు.

ఉభయ గోదావరి
https://epaper.teluguraastram.com
తెలుగురాష్ట్రం దినపత్రిక

# చట్టాల గురించి ప్రతి ఒక్కరూ తెలుసుకోవాలి



**కామవరపుకోట, మే 13(తెలుగురాష్ట్రం విలేకరి):** కామవరపుకోట మండలం ఉప్పలపాడు అంగన్వాడీ సెంటర్లో కిశోర వికాసం 2.0 కార్యక్రమం మంగళవారం జరిగింది. పోక్సో చట్టం గురించి, బాలల హక్కు చట్టం గురించి, బాల్య వివాహాల వల్ల జరిగే అనర్థాల గురించి తడికలపూడి ఎస్ఐ చెన్నారావు వివరించారు. సిడిపిఓ బ్యూలా, సూపర్వైజర్లు మంగాదేవి, జిఎంఎస్కే ఎం. భారతి, అంగన్వాడి టీచర్లు, ఆయాలు, ఆశ వర్కర్లు పాల్గొన్నారు.

# సమగ్ర శిక్ష ఎన్ రోల్ మెంట్ డ్రైవ్ 2025-26




**జగ్గయ్యపేట, మే 13 (తెలుగురాష్ట్రం విలేకరి):** జగ్గయ్యపేట మండలం గండ్రాయి గ్రామంలో 0 -18 సంవత్సరాల వయసు గల ప్రత్యేక అవసరాలు గల పిల్లల ను గుర్తించు నిమిత్తం సహిత విద్య వనరుల ఉపాధ్యాయులు డి. ఉదయ లక్ష్మి సర్వేను నిర్వహించారు. మండలంలో ప్రత్యేక అవసరాలు కలిగిన (దివ్యాంగ) పిల్లల పాఠశాల నమోదు కార్యక్రమాన్ని మే 13, 2025 నుండి ప్రారంభించారు. ఈ సర్వే కార్యక్రమం జూన్ 9 వరకు జరుగుతుందని తెలిపారు. మండలంలో సహిత విద్య వనరుల ఉపాధ్యాయురాలు డి. ఉదయలక్ష్మి, డి. జానకి ఈ సర్వే ద్వారా దివ్యాంగులను గుర్తించి పాఠశాలలో చేర్పించే పనిలో నిమగ్నమయ్యారు. ఈ సర్వే ద్వారా వినికిడి లోపం, మాటలు రాకపోవడం, అంధత్వం, బుద్ధిమాంద్యత, ఆటిజం వంటి 21 రకాల వైకల్యాలు గల పిల్లలను గుర్తించి భవితా సెంటర్ లో లేదా పాఠశాలలో చేర్పిస్తున్నారు. భవిత సెంటర్ల ద్వారా అందజేస్తున్న స్పీచ్ థెరపీ, ఫిజియోథెరపీ, వ్యక్తిత్వ వికాసం వంటి శిక్షణలపై తల్లిదండ్రులకు అవగాహన కల్పిస్తున్నారు అని అన్నారు. పాఠశాలకు రాలేని తీవ్ర వైకల్యం గల పిల్లలకు ప్రతి శనివారం ఇంటి వద్ద శిక్షణ అందిస్తున్నట్లు తల్లిదండ్రులకు తెలియజేస్తున్నారు. సమగ్ర శిక్ష ద్వారా నడుపబడుతున్న భవిత కేంద్రాలలో విద్యనభ్యసించే పిల్లలకు పలు అలవెన్సులు, సంక్షేమ పథకాలను ప్రభుత్వం అందచేస్తోంది. వైకల్యాన్ని అధిగమించే నిమిత్తం అవసరమైన ఉపకరణాలు బోధన అభ్యసన సామాగ్రిని అసెస్మెంట్ క్యాంపుల నిర్వహణ ద్వారా అందజేస్తున్నారు. అంగన్వాడీ, ఏఎన్ఎం, ఆశ, సచివాలయ సిబ్బంది సాయంతో ఇంటింటికి సర్వేను నిర్వహిస్తున్నారని తెలిపారు. జిల్లా మొత్తం మీద ఇలాంటి 20 భవిత సెంటర్లు కలవని సహిత విద్యా వనరుల ఉపాధ్యాయురాలు ఉదయలక్ష్మి తెలిపారు.

# ఆంధ్ర నుంచి తెలంగాణకు ఇసుక అక్రమ రవాణా




**ఎటపాక, మే 13 (తెలుగురాష్ట్రం విలేఖరి):** భద్రాచలానికి ఆనుకొని ఉన్న ఏపీలోని అల్లూరి జిల్లా ఎటపాక మండలం గుండాల నుంచి లారీల ద్వారా తెలంగాణకు, చత్తీస్గఢ్ కు ఇసుక అక్రమ రవాణా జరుగుతుంది. తెలంగాణ- ఆంధ్ర సరిహద్దు ప్రాంతం ఛత్తీస్గఢ్లోని మారాయిగూడెంకు ప్రతిరోజు లారీల ద్వారా ఇసుక అక్రమ రవాణా జరుగుతోంది. గుండాలలోని సంబంధిత అధికారులకు తెలిసి కూడా తెలియనట్లు వ్యవహరిస్తున్నారని స్థానికులు అంటున్నారు. వెంటనే అధికారులు స్పందించి ఆంధ్ర ఇసుకను ఇతర రాష్ట్రాలకు తరలించే లారీలను పట్టుకోవాలని కేసులు నమోదు చేయాలని కోరుతున్నారు.

## ఘనంగా శ్రీ యోగానంద లక్ష్మీనరసింహ స్వామి

# చూర్ణోత్సవం, వసంతోత్సవం



**జగ్గయ్యపేట, మే 13 (తెలుగురాష్ట్రం విలేకరి):** ఎన్టీఆర్ జిల్లా జగ్గయ్యపేట మండలం వేదాద్రి గ్రామములో పవిత్ర కృష్ణానది తీరమున ప్రసిద్ధ పుణ్య క్షేత్రము స్వయంభూ శ్రీ పంచనారసింహ క్షేత్రమై వేంచేసియున్న శ్రీ యోగానంద లక్ష్మీనరసింహ స్వామి వారి దేవస్థానము నందు జరుగుతున్న స్వస్తిశ్రీ విశ్వావసు సంవత్సర బ్రహ్మోత్సవములలో భాగంగా దేవస్థాన వంశపారంపర్య ధర్మకర్త



డాక్టర్ వెలగపూడి లక్ష్మణఇందిరాదత్తు, శ్రీ బాలత్రిపుర సుందరి అమ్మవారి ట్రస్టు, కె.సి.పి తరుపున మల్లె పూలు, విద్యుత్కాంతులతో అలంకరించబడిన పడవలో వైశాఖ శుద్ధ పౌర్ణమి సోమవారం '6' వ రోజు అనగా మే 12 రాత్రి గం.7.00 లకు పావన కృష్ణానది పై శ్రీ స్వామి వారి తెప్పోత్సవం జరిగింది. అదేవిధముగా '7' వ రోజు వైశాఖ శుద్ధ పాద్యమి మంగళవారం అనగా మే 13 ఉదయం గం.11.00 లకు దేవస్థాన కార్యనిర్వహణాధికారి కానూరి సురేష్ బాబు సమక్షములో చూర్ణోత్సవము(చక్రతీర్థం)వసంతోత్సవ కార్యక్రమములు నిర్వహించారు. ఈ కార్యక్రమములో వంశపారం ధర్మకర్త డాక్టర్ వెలగపూడి లక్ష్మణఇందిరాదత్తు తరుపున పాటిబండ్ల రామ్ ప్రసాద్ పాల్గొన్నారు. మే 13న రాత్రి గం.10 లకు పూర్ణాహుతి, ధ్వజావరోహణ జరిగింది. మే 14న '8' వ రోజున ద్వాదశ సేవలు, ద్వాదశ ఆరగింపులు, పవళింపు సేవా కార్యక్రమములతో శ్రీ స్వామి వారి బ్రహ్మోత్సవములు ముగుస్తాయని తెలిపారు.

# మాక్ డ్రిల్‌లో చింతలపూడి వైద్య బృందం



**చింతలపూడి, ఏప్రిల్ 13 (తెలుగురాష్ట్రం విలేకరి):** ఏలూరు కలెక్టరేట్లో జరిగిన మాక్ డ్రిల్ లో చింతలపూడి ఏరియా ఆసుపత్రి డాక్టర్ల బృందం పాల్గొంది. ఈ సందర్భంగా సివిల్ అసిస్టెంట్ సర్జన్ డాక్టర్ అజయ్ మాట్లాడుతూ అత్యాసర పరిస్థితుల్లో మనుషులను ప్రాణపాయం నుండి ఎలా రక్షించాలి అనే విషయాలను జిల్లా కలెక్టర్ వెట్రి సెల్వి కి వివరంగా తెలియజేశారు. అనంతరం కలెక్టర్ చింతలపూడి వైద్య బృందాన్ని ప్రత్యేకంగా అభినందించారు. కార్యక్రమంలో డాక్టర్ కాశి విశ్వేశ్వరరావు , స్టాఫ్ నర్సులు శుభ, సునీత తదితరులు పాల్గొన్నారు.

# రైల్వే లైన్ నిర్వాసితులకు అండగా ఉంటాం

## -ఎంపి హరీష్ బాలయోగి



**అమలాపురం, మే 13(తెలుగురాష్ట్రం విలేకరి):** కోనసీమ ప్రజల చిరకాల వాంచ నెరవేర్చే క్రమంలో రైల్వే లైన్ నిర్మాణానికి సంబంధించి భూములు కోల్పోయే రైతులు, ప్రజలందరినీ పూర్తిగా ఆదుకోవడం జరుగుతుందని అమలాపురం ఎంపీ గంటి హరీశ్ బాలయోగి హామీ ఇచ్చారు. ముమ్మిడివరం మండలం మహిపాల చెరువులో ఓ ఫంక్షన్ హాల్ లో అయినవిల్లి, అమలాపురం రూరల్ మండలాలకు సంబంధించిన భూములు కోల్పోయే రైతులు, నివాస గృహాలు నష్టపోయే గృహ యజమానులతో నిర్వహించిన సమావేశంలో రెవెన్యూ అధికారులతో కలసి ఎం.పి హరీష్ పాల్గొని రైతులు, ప్రజలు అభిప్రాయాలను సేకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలు తనపై నమ్మకంతో విజయాన్ని అందించారని వారి ఆకాంక్షలు, ఎన్నికల ముందర ఇచ్చిన హామీలు అమలుకు కట్టుబడి ఉంటానన్నారు. మా నాన్న గారు బాలయోగి గారిపై నమ్మకంతో రైల్వే లైన్ నిర్మాణానికి భూములిచ్చిన అందరినీ ఆదుకుంటామని హామీ ఇచ్చారు. పలువురు రైతులు మాట్లాడుతూ మా భూములన్నీ సారవంతమైన భూములని పలురకాల పంటలు పండించుకుంటూ జీవనం సాగిస్తున్నామని తెలిపారు. బహిరంగ మార్కెట్లో లక్షల్లో పలికే భూములకు వేలల్లో పరిహారం ఇస్తామంటే ఎలా అని, తగిన రీతిలో పరిహారం ఇప్పించాలని, ఎకరం పొలంలో 90 సెంట్లు అవసరం అని తీసుకుంటే మిగిలిన 10 సెంట్లలో ఏమి పండించుకోగలమని దీనిని కూడా దృష్టిలో ఉంచుకోవాలని కోరారు. అలాగే నివాస గృహాలు కోల్పోతున్న వారికి ఇల్ల స్థలాలు ఇచ్చి, ఇంటి నిర్మాణానికి పూర్తి పరిహారం అందించాలని కోరారు.కోనసీమ రైల్వే లైన్ కు సంబంధించి అయినవిల్లి , అమలాపురం రూరల్ మండలాల్లో ఏడు గ్రామాలకు చెందిన 158 హెక్టార్ల భూమి అవసరమని గుర్తించగా, 2021లో రైల్వే లైన్ నిర్మాణానికి అప్పటి ఎంపి, మాజీ లోక్ సభాపతి స్వర్గీయ జి.ఎం.సి.బాలయోగి హయాంలో చర్యలు తీసుకోగా మరలా 20 సంవత్సరాలు తర్వాత ఆయన తనయుడు ఎంపీ హరీష్ మాదుర్ చొరవతో భూములు కోల్పోతున్న ప్రతీ ఒక్కరికీ పూర్తిగా న్యాయం చేసి, కోనసీమ అభివృద్ధి కి దోహదం చేసే రైల్వే లైన్ ఏర్పాటుకు ముందడుగు వేయడం పట్ల హర్షం వ్యక్తం చేశారు.

# రెడ్ క్రాస్ అవార్డు అందుకున్న కలెక్టర్ నాగరాణిని సన్మానించిన కేంద్ర మంత్రి శ్రీనివాస వర్మ



**పశ్చిమ గోదావరి జిల్లా మే 13 (తెలుగురాష్ట్రం విలేకరి):** పశ్చిమ గోదావరి జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి ఇటీవల ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ రాష్ట్ర స్థాయి అవార్డు అందుకున్న సందర్భంలో, ఆమెను కేంద్ర భారీ పరిశ్రమల మంత్రి భూపతిరాజు శ్రీనివాస వర్మ భీమవరం కలెక్టరేట్లో మంగళ వారం శాలువా కప్పి, పుష్పగుచ్ఛం అందిస్తూ సత్కరించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ నాగరాణి సేవా భావం ఎంతో అభినందనీయ మన్నారు. వరదల సమయంలో ప్రజలకు అండగా నిలిచారని ఇటువంటి అధికారులు ప్రజల విశ్వాసానికి నిలువెత్తు ఉదాహరణగా నిలుస్తారని ప్రశంసించారు. నాగరాణి ఇటీవల ఆంధ్రప్రదేశ్ గవర్నర్ ఎస్. అబ్దుల్ నజీర్ చేతుల మీదుగా రెడ్ క్రాస్ అవార్డు స్వీకరించారు. వరదల సమయంలో ఆమె స్వయంగా లోతట్టు ప్రాంతాలకు వెళ్లి పరిస్థితిని సమీక్షించి, బాధితులకు ఆహార సరఫరా నిర్వహించారు. అంతేకాదు, ఆమె తన వంతుగా ముఖ్యమంత్రి సహాయనిధికి వ్యక్తిగత విరాళం కూడా ఇచ్చారు. ఈ కృషి ఆమెకు రాష్ట్రవ్యాప్తంగా మంచి పేరు తెచ్చింది.

# బీసీ ప్రముఖుల విగ్రహాలకు మోకాలడ్డుతున్న భరత్

**- భరత్ నువ్వసలు బీసీవేనా- కింజరాపు ఎర్రన్నాయుడి విగ్రహానికి ఆటంకాలు కల్పించడం తగదు- ఈసారి పోటీ చేస్తే ప్రజలు నీకు డిపాజిట్ కూడా రానివ్వరు- ఖాళీగా ఉండి విగ్రహాలు తొలగించాలని పిటీషన్లు పెట్టిస్తున్నావు- గోదావరి గట్టున విగ్రహాలు తొలగించే పని అప్పగిస్తాం చేసుకో - మాజీ ఎంపీ భరత్ తీరుపై ధ్వజమెత్తిన టీడీపీ బీసీ నాయకులు బుడ్డిగ రవి, కిలపర్తి శ్రీనివాస్, ముసిని బాబూరావు**




**రాజమహేంద్రవరం మే 13 (తెలుగురాష్ట్రం విలేకరి):** పనీపాటు లేకుండా ఖాళీగా తిరుగుతున్న పారాచ్యూట్ లీడర్, మాజీ ఎంపీ మార్గాని భరత్ నగరంలో ఏర్పాటు చేస్తున్న బీసీ ప్రముఖుల విగ్రహాలకు ఆటంకాలు కల్పిస్తున్నారని తెలుగుదేశం పార్టీ బీసీ నాయకులుఆరోపించారు. రాజమండ్రి ప్రెస్ క్లబ్ లో మంగళవారం నగర టిడిపి బీసీ సెల్ అధ్యక్షుడు బుడ్డిగ రవి, నగర కమిటీ కార్యదర్శి కిలపర్తి శ్రీనివాస్ మాట్లాడుతూ మాజీ ఎంపీ భరత్ తీరుపై తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు. బుడ్డిగ రవి మాట్లాడుతూ 2024 ఎన్నికల్లో ప్రజలు చిత్తుగా ఓడించినా భరత్ రామ్ పద్ధతి మారలేదని మండిపడ్డారు. నాలుగుసార్లు ఎంపీగా, కేంద్రమంత్రిగా, టీడీపీ పొలిట్ బ్యూరో సభ్యుడిగా చేసిన దివంగత మాజీ కేంద్ర మంత్రి కింజరాపు ఎర్రన్నాయుడి విగ్రహం, బొబ్బిలి పులిగా చరిత్రలో ప్రసిద్ధి చెందిన తాండ్ర పాపారాయుడి విగ్రహం విఎల్ పురంలో నెలకొల్పుతూ ఉంటే భరత్ మోకాలడ్డేలా ప్రవర్తిస్తూ తన కూడా తిరిగే మజ్జి అప్పారావు ద్వారా కమిషనర్ కు పిటీషన్ పెట్టించాడని ఆరోపించారు. బీసీగా చెప్పుకుంటూ బీసీ నాయకుల విగ్రహాలకు అడ్డంకులు సృష్టించే భరత్ అసలు బీసీయేనా అని ప్రశ్నించారు. ఇటీవల లాలా చెరువు వద్ద జరిగిన దొమ్మేటి వెంకటరెడ్డి జయంతి వేడుక సందర్భంగా మాజీ మంత్రి, ఎమ్మెల్యే పితాని సత్యనారాయణ తనకు కింజరాపు ఎర్రన్నాయుడితో ఉన్న అనుబంధాన్ని గుర్తు చేసుకుని అలాంటి గొప్ప నాయకుడి విగ్రహం రాజమండ్రిలో ఏర్పాటు చేయాలని సూచించారని, దానికి స్పందించిన ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ విఎల్ పురంలోని ముసిని బాబూరావు అనే యువకుడి ప్రైవేటు స్థలంలో అతని అంగీకారంతో దివంగత నేత ఎర్రన్నాయుడి విగ్రహం నెలకొల్పి త్వరలో ప్రారంభించేందుకు సన్నాహాలు చేస్తున్నారని బుడ్డిగ రవి వివరించారు. ఇది ఓర్వలేని మాజీ ఎంపీ భరత్ ఈ విగ్రహావిష్కరణ ఆపాలని తన పక్కన తిరిగే మజ్జి అప్పారావుతో కమిషనర్ కు పిటీషన్ పెట్టించాడని ఆయన చెప్పారు. ఇప్పుడే కాదు ఇతను ఎంపీగా ఉన్న సమయంలో కూడా బీసీనని మరచి దురహంకారంతో ప్రవర్తిస్తూ సొంత సామాజిక వర్గానికి చెందిన ప్రముఖ హాస్య నటుడు రేలంగి వెంకట్రామయ్య విగ్రహం గోదావరి గట్టున ఏర్పాటు చెయ్యకుండా అడ్డుకున్నాడని అప్పుడే సొంత సామాజిక వర్గీయులంతా భరత్ తీరును ఛీ కొట్టారని, అలాగే లాలా చెరువు సెంటర్ లో శెట్టిబలిజ పితామహుడు దొమ్మేటి వెంకటరెడ్డి విగ్రహం నెలకొల్పకుండా అడ్డుకున్నాడని బుడ్డిగ రవి గుర్తు చేశారు. గొప్ప నాయకులు, ప్రముఖుల గురించి భవిష్యత్తు తరాలు తెలుసుకునేందుకు ఇలా విగ్రహాలు ఏర్పాటు చేయడం మంచి సంప్రదాయమని ఆయన చెప్పారు. ఈ భరత్ అనే వ్యక్తి నగరంలో ఎక్కడ ఏ నాయకుల, ప్రముఖుల విగ్రహాలు పెడుతున్నా అడ్డుకోవడమే పనిగా పెట్టుకున్నాడని బుడ్డిగ రవి ధ్వజమెత్తారు. ఎన్టీఆర్ విగ్రహం పెట్టనివ్వడు, మంగళంపల్లి బాలమురళీకృష్ణ విగ్రహం పెట్టనివ్వడని విమర్శించారు. జెఎన్ రోడ్డులో భరత్ ఏర్పాటు చేసిన కప్పు సాసర్ తొలగించి అక్కడ తమ ఎమ్మెల్యే ఆదిరెడ్డి వాసు ఆంధ్రకేసరి టంగుటూరి ప్రకాశం పంతులు, సంఘ సంస్కర్త నవయుగ వైతాళికుడు కందుకూరి వీరేశలింగం పంతులు వంటి మహనీయుల విగ్రహాలు ఏర్పాటు చేసేందుకు చర్యలు తీసుకుంటున్నారని ఆయన చెప్పారు. రివర్ ఫ్రంట్ పనుల్లో భాగంగా గోదావరి గట్టున ఉన్న ప్రముఖుల విగ్రహాలు మార్పు చేయాల్సిఉందని, విగ్రహాలు కూలగొట్టడం, తొలగించడంలో ఆరితేరిన మాజీ ఎంపీ భరత్ ముందుకు వస్తే అక్కడి విగ్రహాలు తొలగించేపని అప్పగిస్తామని, అలాగే పుష్కరాల అభివృద్ధి పనుల్లో భాగంగా ఆక్రమణలు తొలగించే కాంట్రాక్టు అప్పగిస్తామని బుడ్డిగ రవి ఛలోక్తులు వేశారు. కిలపర్తి శ్రీనివాస్ మాట్లాడుతూ బీసీ అయిన భరత్ బీసీ ప్రముఖ నాయకుల విగ్రహాలు తొలగించాలని తెరవెనుక కుట్రలు చేయడం సమంజసం కాదని హితవు పలికారు. అతడు బీసీ అనే విషయం మరచినట్లుగా మొన్నటి ఎన్నికల సమయంలో రాజమండ్రిలో వెలమలు 5 వేలమంది కూడా ఉండరని సాటి బీసీ సామాజిక వర్గం గురించి తక్కువ చేసి మాట్లాడాడని, అందుకే రాజమండ్రి సిటీ ప్రజలు అతడిని చిత్తుగా ఓడించి గుణపాఠం చెప్పారని అన్నారు. బీసీలపట్ల అతడి వైఖరి ఇలాగే ఉంటే వచ్చే ఎన్నికల్లో భరత్ కు డిపాజిట్ కూడా దక్కనివ్వరని కిలపర్తి శ్రీనివాస్ హెచ్చరించారు. స్థల దాత ముసిని బాబూరావు మాట్లాడుతూ అది తమ సొంత స్థలమని, అక్కడ తమ తాత గారి విగ్రహం ఏర్పాటు చేయాలని తొలుత భావించామని అన్నారు. అయితే తన తండ్రి బాబులు సలహా మేరకు ఎ.వి.అప్పారావు రోడ్డులో ఏర్పాటు చేసుకునేందుకు ఎమ్మెల్యే ఆదిరెడ్డి వాసు అవకాశం కల్పిస్తామని హామీ ఇచ్చారని, అందుకే దివంగత ఎర్రన్నాయుడి విగ్రహం ఏర్పాటు చేయడానికి అవకాశం కల్పించామని చెప్పారు. కప్పు సాసర్ల కన్నా సమాజానికి సేవ చేసిన నాయకుల విగ్రహాలు నెలకొల్పితే వారి గురించి రానున్న తరాలకు తెలుస్తుందని ముసిని బాబూరావుఅన్నారు.విలేకరుల సమావేశంలో టీడీపీ నాయకులు కడలి రామకృష్ణ, సప్పా వెంకట రమణ, చెల్లుబోయిన సూర్యనారాయణ మూర్తి, మండల రవి, ఆడారి లక్ష్మీ నారాయణ తదితరులు పాల్గొన్నారు.

# మళ్లీ మొదటి నుంచి పంజాబ్, ఢిల్లీ మ్యాచ్

**భారత్, పాకిస్థాన్ మధ్య ఉద్రిక్తతల కారణంగా వాయిదా పడిన ఐపీఎల్‌ను మే 17 నుంచి పున: ప్రారంభించాలని బీసీసీఐ నిర్ణయించిన సంగతి తెలిసిందే. ఆరు వేదికల్లో (బెంగళూరు, జైపుర్, ఢిల్లీ, లఖ్‌నవూ, అహ్మదాబాద్, ముంబయి) లీగ్ మ్యాచ్‌లు జరగనున్నాయి. ఫైనల్ జూన్ 3న జరుగుతుంది. ప్లే ఆఫ్స్ వేదికలను త్వరలో ప్రకటిస్తారు. ఇక, ఈ నెల 8న ధర్మశాల వేదికగా పంజాబ్, ఢిల్లీ మ్యాచ్ జరగాల్సి ఉండగా.. పంజాబ్ ఇన్నింగ్స్‌లో 10.1 ఓవర్ల ఆట తర్వాత మ్యాచ్‌ను అర్ధంతరంగా రద్దు చేశారు. భద్రతా కారణాల రీత్యా ఈ మ్యాచ్‌ను మధ్యలోనే నిలిపివేశారు. సాధారణంగా మ్యాచ్ రద్దయితే ఇరుజట్లకు చెరో పాయింట్ కేటాయిస్తారు. కానీ, ఈ రెండు టీమ్‌లకు పాయింట్లను కేటాయించకపోవడంతో అభిమానులు గందరగోళానికి గురయ్యారు.**



అయితే, కొత్తగా ప్రకటించిన షెడ్యూల్‌తో దీనిపై క్లారిటీ వచ్చింది. మే 24న జైపుర్ వేదికగా పంజాబ్, ఢిల్లీ మ్యాచ్ జరగనుంది. ధర్మశాలలో జరిగిన 10.1 ఓవర్ల ఆటతో సంబంధం లేకుండా మళ్లీ మొదటి నుంచి మ్యాచ్‌ను నిర్వహించాలని బీసీసీఐ నిర్ణయించింది. ఒకరకంగా పంజాబ్‌కు ఇబ్బంది కలిగించే విషయమే. ఎందుకంటే ధర్మశాలలో ఆ జట్టు 10.1 ఓవర్లు పూర్తి అయ్యేసరికి ఒకే వికెట్ నష్టపోయి 122 పరుగులు చేసింది. ఇప్పుడు మళ్లీ మొదటి బంతి నుంచి మ్యాచ్ ఆడితే పరిస్థితి ఎలా ఉంటుందో చెప్పలేం. పంజాబ్ ఇప్పటివరకు 11 మ్యాచ్‌లు ఆడి 15 పాయింట్లతో ఉంది. మిగిలిన మూడు మ్యాచ్‌ల్లో ఒకదాంట్లో గెలిచినా ఆ జట్టు ప్లే ఆఫ్స్ చేరడం ఖాయం.

### అహ్మదాబాద్‌లో ఫైనల్?

ఏప్రిల్ 29న క్వాలిఫయర్-1, 30న ఎలిమినేటర్, జూన్ 1న క్వాలిఫయర్ 2, జూన్ 3న ఫైనల్ నిర్వహించనున్నారు. అయితే, ఈ మ్యాచ్‌లకు సంబంధించిన వేదికలను అధికారికంగా ఖరారు చేయలేదు. ముంబయిలో ప్లే ఆఫ్ మ్యాచ్, అహ్మదాబాద్‌లో ఫైనల్ నిర్వహించే అవకాశమున్నట్లు వార్తలొస్తున్నాయి.

# కోహ్లీ మరికొంతకాలం టెస్ట్ క్రికెట్‌లో కొనసాగాల్సింది: సయ్యద్ కిర్మాణి

**టీమ్ఇండియా స్టార్ బ్యాటర్ విరాట్ కోహ్లీ టెస్ట్ క్రికెట్ నుంచి తాను రిటైర్‌మెంట్ తీసుకుంటున్నట్లు సోమవారం ప్రకటించాడు. కోహ్లీ ఇప్పటివరకు భారత్ తరఫున 123 టెస్టులు ఆడాడు. 46.85 సగటుతో 9,230 పరుగులు చేశాడు. ఇందులో 30 సెంచరీలు ఉన్నాయి. భారత్ టీ20 వరల్డ్‌కప్ గెలిచిన తర్వాత టీ20లకు వీడ్కోలు పలికిన కోహ్లీ.. తాజాగా రెడ్‌బాల్ క్రికెట్ నుంచీ తప్పుకున్నాడు. ఈనేపథ్యంలో టీమ్ఇండియా మాజీ క్రికెటర్, 1983 వరల్డ్ కప్ గెలిచిన జట్టులోని సభ్యుడైన సయ్యద్ కిర్మాణి స్పందించాడు.**



'విరాట్ ఆటలో స్థిరత్వాన్ని ప్రదర్శించాడు. అదే అతణ్ని ప్రత్యేకంగా నిలిపింది. కోహ్లీ యువతకు ప్రేరణగా నిలిచాడు. నాకు తెలిసి అతడు వ్యక్తిగత రికార్డుల గురించి పెద్దగా పట్టించుకోడు. అలాగే అతడు వీడ్కోలు నిర్ణయం తీసుకుంటున్నప్పుడు ఎలాంటి ఒత్తిడికీ గురై ఉండడు. రిటైర్‌మెంట్ అనేది అతడి వ్యక్తిగత నిర్ణయం. ప్రతి క్రికెటరూ ఏదోఒకరోజు రిటైర్ కావాల్సిందే. కానీ విరాట్‌కోహ్లీ ఇంకొంతకాలం ఆడి ఉండాల్సింది. అతడిలో ఇంకా ఎంతో టెస్ట్ క్రికెట్ దాగిఉంది. ఏది ఏమైనప్పటికీ నేను అతడి నిర్ణయాన్ని గౌరవిస్తున్నా. అతడి భవిష్యత్తు బాగుండాలని కోరుకుంటున్నా' అని సయ్యద్ కిర్మాణి అన్నాడు. అలాగే ఈ మధ్య క్రికెటర్లు తమ రిటైర్‌మెంట్ ప్రకటనలను సోషల్ మీడియా వేదికగా చేస్తున్నారు. దీనిమీద కూడా కిర్మాణి స్పందించాడు. 'క్రికెటర్లు ఇలా సోషల్ మీడియాలో తమ రిటైర్‌మెంట్‌కు సంబంధించిన ప్రకటనలు చేయడంలో ఏవిధమైన తప్పు లేదు. ఇన్‌స్టాగ్రాం లాంటి వేదికల

# 2027 వన్డే వరల్డ్ కప్‌లో రోహిత్, విరాట్ ఆడరు: సునీల్ గావస్కర్

ఇంగ్లండ్ సిరీస్‌కు ముందు టెస్ట్ క్రికెట్‌కు రోహిత్ శర్మ , విరాట్ కోహ్లీ రిటైర్‌మెంట్ ప్రకటించి అభిమానులందరినీ విస్మయానికి గురి చేశారు. వీరిద్దరూ ఇప్పటికే పొట్టి ఫార్మాట్‌కు వీడ్కోలు పలికారు. ఇకపై కేవలం వన్డే ఫార్మాట్‌లో మాత్రమే కొనసాగనున్నారు. తనకు 2027 వన్డే వరల్డ్ కప్ ఆడాలని ఆశగా ఉందని విరాట్ కోహ్లీ ఓ సందర్భంలో తన మనసులోని మాటను బయటకు చెప్పాడు. రోహిత్ శర్మ కూడా వన్డే క్రికెట్‌కు ఎంతో ప్రాముఖ్యం ఇస్తాడు. కానీ వీరిద్దరూ 2027 వరల్డ్‌కప్‌లో ఆడరు అని టీమ్ఇండియా మాజీ క్రికెటర్ సునీల్ గావస్కర్ అంటున్నాడు. రోహిత్, విరాట్‌కు ప్రాక్టికల్‌గా ఇది సాధ్యం కాదని అభిప్రాయపడుతున్నాడు. 'రోహిత్, కోహ్లీ వన్డేల్లో అద్భుతంగా ఆడతారు. 2027 వరల్డ్ కప్ విషయానికొస్తే... అప్పటికీ వీరిద్దరిలో



ఇప్పటిలానే దూకుడుగా, నిలకడగా ఆడే సత్తా ఉంటుందా?.. అని సెలక్షన్ కమిటీ ఆలోచిస్తుంది. వారిద్దరూ ఆడగలరు అని అనుకుంటే.. వారు 2027 వరల్డ్‌కప్‌నకు ప్రాతినిధ్యం వహిస్తారు' అని సునీల్ గావస్కర్ అన్నాడు. కానీ తన వ్యక్తిగత అభిప్రాయం మాత్రం వేరేలా ఉందని కుండబద్దలు కొట్టాడు. 'నిజాయితీగా చెప్పాలి అంటే... నా అంచనా ప్రకారం రోహిత్, విరాట్ కోహ్లీ 2027 వరల్డ్ కప్ ఆడలేరు. కానీ ఎవరికి తెలుసు... ఒకవేళ బాగా ఆడుతూ, అప్పటికి కూడా సెంచరీల మీద సెంచరీలు చేస్తే మాత్రం వారిని ఆ భగవంతుడు కూడా టీమ్ నుంచి తొలగించలేడు' అని గావస్కర్ అన్నాడు.

# డబ్ల్యూటీసీ ఫైనల్ కోసం తమ తుది జట్టును ప్రకటించిన ఆసీస్




లార్డ్స్ వేదికగా జూన్ 11 నుంచి 15 మధ్య వరల్డ్ టెస్ట్ ఛాంపియన్‌షిప్ ఫైనల్ జరగనుంది. ఈ పోరులో దక్షిణాఫ్రికా, ఆస్ట్రేలియా తలపడనున్నాయి. దక్షిణాఫ్రికా 12 టెస్టుల్లో 8 విజయాలతో 69.44 పాయింట్లతో అగ్రస్థానంలో, ఆస్ట్రేలియా 19 మ్యాచ్‌ల్లో 13 విజయాలతో 67.54 పాయింట్లతో రెండో స్థానంలో నిలిచి తుది పోరుకు అర్హత సాధించాయి. ఈ నేపథ్యంలో ఫైనల్‌లో పాల్గొనబోయే ఆసీస్ తుదిజట్టును క్రికెట్ ఆస్ట్రేలియా ప్రకటించింది.

శస్త్రచికిత్స తర్వాత కామెరూన్ గ్రీన్ టెస్ట్ జట్టులోకి తిరిగివచ్చాడు. స్పిన్నర్ మ్యాట్ కునెమన్ కూడా తుదిజట్టులో స్థానం దక్కించుకున్నాడు. బ్రెండన్ డగెట్ ట్రావెలింగ్ రిజర్వ్‌గా ఎంపికయ్యాడు. గాయాల వల్ల పాట్ కమిన్స్, హేజిల్‌వుడ్ శ్రీలంక పర్యటన, ఛాంపియన్స్ ట్రోఫీకి దూరంగా ఉన్నారు. తర్వాత కోలుకొని ఐపీఎల్‌లో పాల్గొన్నారు. ఇప్పుడు తిరిగి ఆసీస్ జట్టులోకి వచ్చారు.

ఆస్ట్రేలియా జట్టు: పాట్ కమిన్స్ (కెప్టెన్), స్కాట్ బోలాండ్, అలెక్స్ కారీ, కామెరూన్ గ్రీన్, జోష్ హేజిల్‌వుడ్, ట్రావిస్ హెడ్, జోష్ ఇంగ్లిస్, ఉస్మాన్ ఖవాజా, సామ్ కాన్‌స్టాస్, మ్యాట్ కునెమన్, మార్నస్ లబుషేన్, నాథన్ లైయన్, స్టీవ్ స్మిత్, మిచెల్ స్టార్క్, బ్యూ వెబ్‌స్టర్. ట్రావెలింగ్ రిజర్వ్: బ్రెండన్ డగెట్

# రోహిత్, విరాట్‌కు మైదానంలో వీడ్కోలు ఏర్పాటు చేయాల్సింది: అనిల్ కుంబ్లే



టీమ్ ఇండియా ఇంగ్లండ్ పర్యటనకు ముందు మొదట రోహిత్ శర్మ, తర్వాత విరాట్ కోహ్లీ టెస్ట్ క్రికెట్‌కు తమ రిటైర్‌మెంట్లను ప్రకటించి క్రీడాలోకాన్ని విస్మయానికి గురి చేశారు. మే 7న హిట్‌మ్యాన్ వీడ్కోలు పలికితే, మే 12 విరాట్.. టెస్ట్ క్రికెట్ నుంచి తప్పుకుంటున్నట్లు సోషల్ మీడియా వేదికగా తెలిపారు. ఈ ఇద్దరు దిగ్గజ క్రికెటర్లకు మైదానంలో వీడ్కోలు (ఆన్ ఫీల్డ్ ఫేర్‌వెల్) ఏర్పాటు చేయాల్సిందని టీమ్ఇండియా మాజీ క్రికెటర్ అనిల్ కుంబ్లే అభిప్రాయపడ్డాడు. 'ఇద్దరు మేటి క్రికెటర్లు కొద్ది రోజుల వ్యవధిలోనే ఒకరి తర్వాత మరొకరు టెస్ట్ క్రికెట్‌కు తమ రిటైర్‌మెంట్లు ప్రకటించారు. ఇది నన్ను నిజంగా ఆశ్చర్యానికి గురి చేసింది. ముఖ్యంగా కోహ్లీ విషయంలో ఇలా జరుగుతుందని నేను అస్సలు ఊహించలేదు. అతడిలో ఇంకా కొన్ని సంవత్సరాలు టెస్ట్ క్రికెట్ ఆడే సామర్థ్యం ఉంది' అని కుంబ్లే అన్నాడు.

అలాగే వీరిద్దరి రిటైర్‌మెంట్ విధానం మీద కూడా అనిల్ కుంబ్లే మాట్లాడాడు. 'ఇది నిజంగా నిశ్శబ్ద నిష్క్రమణ. మైదానంలో ప్రేక్షకుల మధ్య రోహిత్, కోహ్లీల వీడ్కోలు ఉంటే బాగుండేది. గతంలో అశ్విన్ కూడా సిరీస్ మధ్యలోనే తన రిటైర్‌మెంట్ ప్రకటించి వెళ్లిపోయాడు. నా అభిప్రాయం ప్రకారం అశ్విన్, రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీ ఈ ముగ్గురి వీడ్కోలు మైదానంలో ప్రేక్షకుల మధ్య జరిగి ఉండాల్సింది' అని అభిప్రాయపడ్డాడు.

ఇంగ్లండ్‌తో, టీమ్ఇండియా టెస్ట్ సిరీస్ గురించి కూడా కుంబ్లే విశ్లేషించాడు. 'ఈ సిరీస్‌లో కోహ్లీ కీలక ఇన్నింగ్స్‌లు ఆడతాడని నేను ఊహించా. కానీ అతడు అనూహ్యంగా టెస్ట్ క్రికెట్‌కు రిటైర్‌మెంట్ ప్రకటించాడు. సెలక్టర్లకు కూడా ఇది విషమ పరీక్షే. ఇంగ్లండ్‌లో అయిదు టెస్టుల సిరీస్ అంటే మామూలు విషయం కాదు. ఇది కఠిన సవాళ్లతో కూడుకున్నది. నాకు తెలిసి రోహిత్, కోహ్లీ నిర్ణయాలతో సెలక్టర్లు కూడా ఆశ్చర్యానికి గురై ఉంటారు' అని అనిల్ కుంబ్లే అన్నాడు.

టీమ్ఇండియా పేసర్ మహ్మద్ సిరాజ్ కూడా విరాట్ రిటైర్‌మెంట్‌పై 'ఎక్స్' వేదికగా స్పందించాడు. 'టెస్ట్ క్రికెట్‌లో నువ్వు అద్భుతమైన కెరీర్ కలిగి ఉన్నందుకు అభినందనలు. నీ వారసత్వం ఎప్పటికీ కొనసాగుతుంది' అని భారత పేసర్ సిరాజ్ పోస్ట్ చేశాడు. 'ఇకపై నువ్వు డ్రెస్సింగ్ రూంలో లేకపోవడం పెద్ద లోటే. ఎల్లప్పుడూ నాకు మద్దతుగా నిలిచి, వెన్నుతట్టి ప్రోత్సహించినందుకు నీకు కృతజ్ఞతలు. ఆల్ ది బెస్ట్. కింగ్ విరాట్ కోహ్లీ భయ్యా' అని టీమ్ఇండియా సీనియర్ బౌలర్ భువనేశ్వర్ కుమార్ అన్నాడు.

CINIMA NEWS
https://epaper.teluguraastram.com

తెలుగురాష్ట్రం దినపత్రిక

# ‘శ్రీనివాస గోవింద పాట’ వివాదంపై స్పందించిన హీరో సంతానం





కోలీవుడ్‌కి చెందిన పాపులర్ కమెడియన్ హీరో సంతానం ఇపుడు ఒక్కసారిగా వార్తల్లోకి వచ్చారు. ఈసారి సినిమాతో కాదు, ఒక వివాదంతో హెడ్లైన్స్‌లోకి ఎక్కారు. తన తాజా చిత్రం డీడీ నెక్స్ట్ లెవల్ గురించి మాట్లాడుతున్నప్పుడు ఆయన పేరు అనవసరంగా వివాదంలోకి లాగబడింది. ఈ వివాదానికి కారణం సినిమాలో ఉన్న ఓ పాట. ఈ పాటలో శ్రీనివాస గోవింద అనే భక్తిగీతాన్ని పేరడీ చేశారు. “పార్కింగ్ డబ్బులు గోవిందా పాప్‌కార్న్ ట్యాక్స్ గోవిందాఅంటూ సాగే ఈ పాట హిందూ సంఘాల కోపాన్ని రేపింది. వారు ఈ గీతాన్ని తిరుమల శ్రీవారిపై అవమానంగా భావిస్తున్నారు. పాటను వెంటనే తొలగించాలని డిమాండ్ చేస్తున్నారు. బీజేపీ నాయకులు కూడా బహిరంగంగా వ్యతిరేకత ప్రకటించారు. ఇప్పటికే తమిళనాడులో కొన్ని పోలీస్ స్టేషన్లలో కేసులు కూడా నమోదయ్యాయి. హీరో సంతానం స్పందన %-% “తప్పేం చేయలేదు”ఈ వివాదంపై హీరో సంతానం స్పందించారు. ఓ ప్రెస్ మీట్‌లో మాట్లాడుతూ, “తిరుమల శ్రీవారిని మేమెప్పుడూ అవమానించలేదు. పాట కేవలం వినోదం కోసం మాత్రమే. సెన్సార్ బోర్డ్ అనుమతించినదే. అందరికీ సమాధానం చెప్పాల్సిన అవసరం లేదు,” అని స్పష్టం చేశారు. అయితే, వివాదం తక్షణమే ఆగిపోయేలా కనిపించడం లేదు.

హిందూ సంఘాలు పాటపై గట్టి ఆగ్రహంతో ఉన్నాయని స్పష్టమవుతోంది. డీడీ నెక్స్ట్ లెవల్ సినిమా, డీడీ మరియు డీడీ రిటర్న్స్ చిత్రాలకు కొనసాగింపుగా రూపొందింది. ఈ సినిమా మే 16న తమిళంతో పాటు తెలుగు భాషలో కూడా రిలీజ్ కానుంది. ఈ సినిమాకు ప్రేమ్ ఆనంద్ దర్శకత్వం వహిస్తున్నారు. కథలో సంతానం ఓ రివ్యూయర్ పాత్రలో కనిపించనున్నారు. హీరోయిన్‌గా గీతికా తివారీ నటిస్తున్నారు. మరిన్ని ముఖ్యమైన పాత్రల్లో గౌతమ్ వాసుదేవ్ మేనన్, సెల్వ రాఘవన్, కస్తూరి, రాజేంద్రన్, యషికా ఆనంద్, నిళళ్ గల్ రవి తదితరులు ఉన్నారు. సినిమా ఫుల్ కామెడీ థ్రిల్లర్‌గా వస్తోంది.

పాటే సినిమా విజయంపై ప్రభావం చూపుతుందా?

ఈ వివాదం సినిమా రన్‌పై ఎంత ప్రభావం చూపుతుందన్నది ఆసక్తికరమైన అంశం. ప్రమోషన్ టైమ్‌లో ఈ వివాదం రావడం టీమ్‌కి షాక్ అయ్యే విషయమే. అయితే కొన్ని సార్లు నెగటివ్ ప్రచారమే సినిమాకు బోనస్ అవుతుంది. ఏం జరుగుతుందో విడుదలైన తర్వాతే తెలుస్తుంది.





# సైనికుల కుటుంబాలపై

## అలియభట్ సంచలన కామెంట్స్..





బాలీవుడ్ నటి అలియాభట్ పహల్గాం ఘటన, దేశ సైనికులను తలచుకుంటూ ఎమోషనల్ పోస్ట్ పెట్టింది. దేశ రక్షణ కోసం హీరోలను కనిపెంచిన తల్లులది అంతులేని త్యాగం అని కొనియాడింది. ప్రతి సైనికుడి నిద్ర లేని రాత్రుల వెనక ఒక ఫ్యామిలీ సపోర్టు, దుఃఖం ఉంటుందని చెప్పింది. బాలీవుడ్ నటి అలియాభట్ పహల్గాం ఘటన, దేశ సైనికులను తలచుకుంటూ ఎమోషనల్ పోస్ట్ పెట్టింది. ఉగ్రదాడిలో 26 మంది దేశ పౌరులు చనిపోగా.. అందుకు ప్రతీకారంగా భారత ఆర్మీ ‘ఆపరేషన్ సిందూర్’ పేరిట చేపట్టిన ఆపరేషన్‌పై ప్రశంసలు కురిపించింది. ఉగ్ర స్థావరాలను ధ్వంసం చేసిన ఇండియన్ ఆర్మీ.. దేశం, ప్రజలకోసం నిరంతరం తమ ప్రాణాలను పణంగా పెడుతున్నారని చెప్పింది. అంతేకాదు బార్డర్ లో ఉన్న సైనికుని కుటుంబాన్ని కదిలిస్తే కంటతడిపెట్టకుండా ఉండలేమని చెప్పింది. ‘దేశంలో వాతావరణం చాలా భిన్నంగా ఉంది. కొద్ది రోజుల క్రితం అంతా నిశ్శబ్దం. లోలోపల ఒకరకమైన టెన్షన్. మనమంతా మదర్స్ డేను ఎంజాయ్ చేశాం. కానీ దేశ రక్షణ కోసం హీరోలను పెంచిన తల్లుల గురించి ఆలోచించకుండా ఉండలేకపోయా. నిజంగా ఆ తల్లులది అంతులేని త్యాగం. ప్రతి సైనికుడి నిద్ర లేని రాత్రుల వెనక అతడి తల్లి ఉంటుంది. తన బిడ్డకు ఏ రాత్రి జోలపాట ఉండదని తెలుసు. నిరంతరం ఒత్తిడితో కూడిన నిశ్శబ్దం ఏ క్షణమైనా బద్దలు కావొచ్చు. కానీ మనం అందరం ఉద్రిక్తతలు లేని ప్రశాంతతను కోరుకుంటాం. ఆ తల్లిదండ్రుల ధైర్యమే ఈ దేశాన్ని కదిలిస్తోంది. పంటి బిగువున బాధను నొక్కిపెట్టి.. వారందరికీ అండగా ఉంటాం. మనల్ని కాపాడు వారికోసం, ఈ దేశం కోసం అందరం కలిసి నిలబడతాం. జైహింద్’ అంటూ తనదైన స్టైల్ లో రాసుకొచ్చింది. ప్రస్తుతం ఈ పోస్ట్ వైరల్ అవుతోంది.

# డాన్ 3లో హీరోయిన్‌గా శార్వరీ వాగ్





బాలీవుడ్ మోస్ట్ ప్రెస్టీజియస్ ప్రాజెక్ట్ ‘డాన్ ఫ్రాంచైజీలో తాజాగా రూపొందుతున్న చిత్రం డాన్ 3. యాక్షన్ థ్రిల్లర్‌గా రాబోతున్న ఈ సినిమాలో రణ్‌వీర్ సింగ్ హీరోగా డైరెక్టర్ ఫర్హాన్ అక్తర్ తెరకెక్కించనున్నారు. ఎక్సెల్ ఎంటర్‌టైన్‌మెంట్ ఈ చిత్రాన్ని నిర్మిస్తుంది. ఇంతకుముందు షారుఖ్ ఖాన్ నటించిన డాన్ (2006), డాన్ 2 (2011) చిత్రాలకు కొనసాగింపుగా ఈ చిత్రం రాబోతుంది. ఇక ఈ సినిమాలో హీరోయిన్‌గా కియారా అద్వానీని చిత్రయూనిట్ ప్రకటించిన విషయం తెలిసిందే. అయితే, కియారా ప్రెగ్నెన్సీ కారణంగా ఈ సినిమా నుంచి తప్పుకున్నట్లు తెలుస్తోంది. ఈ నేపథ్యంలో కియారా స్థానంలో హీరోయిన్‌గా శార్వరీ వాగ్ నటించబోతున్నట్లు బీటౌన్‌లో వార్తలు వస్తున్నాయి. అయితే, దీనిపై అధికారికంగా ప్రకటన రావాల్సి ఉంది. శార్వరీ.. ప్రస్తుతం బాలీవుడ్‌లో హాట్ ఫేవరెట్‌గా ఉంది. గతేడాది ముంజా అనే హారర్-కామెడీ సినిమాతో ఒక్కసారిగా స్టార్‌డమ్ దక్కించుకుంది. ఆ తర్వాత బ్యాక్ టు బ్యాక్ ప్రాజెక్ట్స్ సైన్ చేస్తూ, బిజీ బిజీగా మారింది. మహారాజ్, వేదా వంటి సినిమాల్లో తన నటనతో మంచి గుర్తింపు తెచ్చుకున్న ఈ భామ.. ఇటీవల ఆలియా భట్ బాబీ డియోల్ లీడ్ రోల్స్‌లో నటించిన ఆల్ఫా లో నటించింది.

# కొత్తింట్లోకి అడుగుపెట్టిన అనసూయ.

## న్యూ బిగినింగ్ అంటూ ఫోటోలు రిలీజ్.

బుల్లితెర యాంకర్ గా తన కెరియర్ ప్రారంభించి బుల్లితెరపై ఎంతో మంచి సక్సెస్ అందుకున్న వారిలో నటి అనసూయ ఒకరు. జబర్దస్త్ కార్యక్రమానికి యాంకర్ గా వ్యవహరిస్తున్న అనసూయ ఈ కార్యక్రమం ద్వారా ఎంతో మంచి గుర్తింపు సొంతం చేసుకొని సినిమా అవకాశాలను అందుకున్నారు ఇలా పలు సినిమాలలో నటిస్తున్న ఈమెకు రంగస్థలం సినిమా మాత్రం ఎంతో మంచి పేరు ప్రఖ్యాతలను తీసుకువచ్చింది. రంగస్థలం సినిమాలో అనసూయ రంగమ్మత్త పాత్రలో అద్భుతంగా నటించడంతో ఈమెకు మరిన్ని సినిమా అవకాశాలు వచ్చాయి. దీంతో అనసూయ బుల్లితెరకు గుడ్ బై చెబుతూ వెండితెర సినిమాలలో నటిస్తూ కెరియర్ పరంగా ఎంతో బిజీగా గడుపుతున్నారు. ఇండస్ట్రీలో స్టార్ నటిగా కొనసాగుతున్న అనసూయ భారీగానే సంపాదిస్తున్నారని చెప్పాలి. ఇలా వరుస సినిమాలతో ఎంతో బిజీగా ఉండే ఈమె సోషల్ మీడియాలో కూడా చాలా యాక్టివ్ గా ఉంటూ తనకు సంబంధించిన అన్ని విషయాలను అభిమానులతో పంచుకుంటూ ఉంటారు. అయితే తాజాగా అనసూయ కొత్త ఇంటి గృహప్రవేశానికి సంబంధించిన ఫోటోలను షేర్ చేశారు. దీంతో ఈ ఫోటోలు కాస్త వైరల్ అవుతున్నాయి. అనసూయ తన భర్త ఇద్దరు పిల్లలతో కలిసి ఎంతో సాంప్రదాయబద్ధంగా నూతన గృహ ప్రవేశం చేశారని తెలుస్తోంది. ఇలా గృహ ప్రవేశ కార్యక్రమానికి సంబంధించిన ఫోటోలను అనసూయ సోషల్ మీడియా వేదికగా షేర్ చేస్తూ..ఆ సీతారామఆంజనేయ కృపతో.. మా తల్లిదండ్రుల ఆశీర్వాదంతో.. మీ అందరి ప్రేమతో, మా జీవితంలోని మరో అధ్యయనం వెలుగుచూసింది. శ్రీరామసంజీవని మా కొత్తింటి పేరు జైశ్రీరామ్ జైహనుమాన్. న్యూ బిగినింగ్స్ థాంక్ ఫుల్ హార్ట్ కృతజ్ఞత ఆశీర్వాదం అంటూ ఫోటోలను షేర్ చేశారు. ప్రస్తుతం ఈ ఫోటోలు వైరల్ గా మారడంతో అభిమానులు కూడా ఈమెకు శుభాకాంక్షలు తెలియజేస్తున్నారు.





# నార్త్ ఇండియా మీద ఫోకస్ పెట్టిన శ్రీలీల



సౌత్‌లో పేరు తెచ్చుకున్న హీరోయిన్లు నార్త్‌కు వెళ్లడం కామన్. స్టార్ హీరోయిన్ల నుంచి కొత్త ఫేస్‌ల వరకూ అందరూ ఈ ట్రెండ్ ఫాలో అవుతున్నారు. ఇప్పుడు అదే దారిలో శ్రీలీల కూడా అడుగేస్తున్నారు. టాలీవుడ్‌లో మురిపించిన ఈ ముద్దుగుమ్మ, బాలీవుడ్ వైపు చూస్తున్నారు. ‘పెళ్లి సందడి’ సినిమాతో తెలుగు ప్రేక్షకులకు పరిచయమైన శ్రీలీల, చిన్న టైంలోనే స్టార్ హీరోల సినిమాల్లో ఛాన్స్‌లు కొట్టేశారు. మాస్ మహారాజా రవితేజ నుంచి పవన్ కళ్యాణ్ వరకు ఆమె నటించిన సినిమాలు టాక్ ఆఫ్ ది టౌన్ అయ్యాయి. సక్సెస్ పరంగా కొంత వెనకపడినా, అవకాశాల విషయంలో మాత్రం దూసుకుపోతున్నారు. తాజాగా పుష్ప 2లో ఓ స్పెషల్ సాంగ్ చేసింది శ్రీలీల. ఈ “కిసిక్” పాటకు నార్త్‌లోనూ మంచి రెస్పాన్స్ వచ్చింది. బాలీవుడ్ ఆడియన్స్ ఆమెపై ఇంట్రెస్ట్ చూపిస్తున్నారు. అదే అవకాశాన్ని క్యాష్ చేసుకోవడానికి శ్రీలీల బాలీవుడ్ ప్రాజెక్ట్స్‌లో బిజీ అవుతున్నారు. ఆశిఖీ 3లో కార్తిక్ ఆర్యన్ సరసనప్రస్తుతం ఆమె ఆశిఖీ 3లో హీరోయిన్‌గా నటిస్తున్నారు. హీరోగా కార్తీక్ ఆర్యన్ ఉన్న ఈ సినిమాలో ఆమె మెయిన్ లీడ్. ఈ సినిమా కోసం ఎక్కువగా ముంబైలోనే ఉంటున్నారు శ్రీలీల. దీంతో అక్కడి ఫిల్మ్ పార్టీల్లో రెగ్యులర్‌గా కనిపిస్తున్నారు. బీటౌన్ ఈవెంట్స్‌లో మెరిసిపోతూ అక్కడి మీడియా ఫోకస్‌లోకి వచ్చారు. బాలీవుడ్ ఆడియన్స్‌తో కనెక్ట్ అయ్యేందుకు ఇదే సరైన టైం అని భావిస్తున్నారు శ్రీలీల. ఒక్క ఆశిఖీ 3 కాదు, మరికొన్ని ప్రాజెక్ట్స్ లోనూ ఆమె పేరు వినిపిస్తోంది. ఒక ట్రయాంగులర్ లవ్‌స్టోరీలో వరుణ్ ధావన్ సరసన శ్రీలీల నటించనున్నట్టు న్యూస్ వచ్చింది. కానీ వరుణ్ డేట్స్ ఇష్యూస్ వల్ల ప్రాజెక్ట్ వాయిదా పడింది. త్వరలో అదే సినిమా మళ్లీ ట్రాక్‌లోకి వచ్చే అవకాశం ఉంది. ఇంకా ప్రాజెక్ట్స్ లైన్‌లోసిద్దార్థ్ మల్హోత్రా హీరోగా తెరకెక్కుతున్న ‘మిట్టీ’ అనే సినిమాలోనూ ఆమె పేరు చర్చలో ఉంది. ఇది ఇంకా అధికారికంగా ప్రకటన అయితే రాలేదు. అదేకాదు, సైఫ్ అలీఖాన్ కుమారుడు ఇబ్రాహీం అలీ ఖాన్‌తో శ్రీలీల కెమెరాల కంటపడిన వీడియోలు వైరల్ అయ్యాయి. దీంతో వీరి కాంబినేషన్‌లోనూ ఓ సినిమా రాబోతుందన్న టాక్ బలంగా వినిపిస్తోంది. ఇటీవల నార్త్ ఇండియాలో శ్రీలీలకు అవకాశాలు పెరుగుతున్నాయి. బాలీవుడ్ డైరెక్టర్లు ఆమె టాలెంట్‌ను నోటీసు చేస్తున్నారు. ప్రస్తుతం ఉన్న బజ్ చూస్తుంటే, బీటౌన్‌లో ఆమెకు ఫ్యూచర్ బ్రైట్‌గా కనిపిస్తోంది!

TELUGU RASTRAM . Printed, Published and Owned by A.RAJASEKHAR. Printed at Ajay Sri Printers, D.No. 4/151, Aithabathulavari centre, S.Yanam, Uppalaguptam Mandal, Dr B.R. ambedkar konaseema Dist, A.P Published at D.No. 4-151, Aithabathulavari Centre, S.Yanam, Uppalaguptam Mandal, Dr B.R. ambedkar konaseema Dist, A.P. Editor: A.RAJASEKHAR, . RNI NO. APTEL/2016/66202, email: telugurastram2016@gmail.com, Phone No. 8074368339